ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -128 పేజీలు - 08 వెల - 04/- శనివారం 22 ఫిబ్రవరి 2025

## ఆప్కో కో ఆప్టెక్స్ సంస్థల మధ్య అవగాహన

రూ.9.20 కోట్ల మేర వస్త్రాల విక్రయానికి ఎంవోయు
-తమిలనాడు మంత్రి సమక్షంలో మంత్రి సవిత ఒప్పందం



## ఇంటర్ హాల్‌టిక్కెట్లు విడుదల

వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

ఇంటర్ బోర్డు వెల్లడి

## భాషల మధ్య ఎలాంటి శత్రుత్వం లేదు..

. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనలో ప్రధాని



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి:** జాతీయ విద్యా విధానం కింద హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందంటూ తమిళనాడు ప్రభుత్వం, కేంద్రం మధ్య మాటల యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయ భాషల మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని, ప్రతి భాష ఒకదానినొకటి సుసంపన్నం చేసిందని అన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారంనాడు జరిగిన 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనలో ప్రధాని మాట్లాడుతూ, భారత భాషల మధ్య ఎప్పుడూ శత్రుత్వం లేదని స్పష్టం చేశారు."భారతీయ భాషలన్నీ ఒకదానికొకటి సుసంపన్న చేసుకున్నాయి. భాషా ప్రాతిపదికగ విభజనలు తెచ్చే ప్రయత్నాలు జరిగినా భారతదేశ ఉమ్మడి భాషా వారసత్వం తగిన సమాధానం ఇచ్చింది. ఇలాంటి అపోహలకు దూరంగా ఉంటూ అన్ని భాషాల సమున్నతికి పాటుపడటం ఒక సామాజిక బాధ్యతగా మనమంతా గుర్తించాలి. ఆ దిశగానే ఈరోజు మరాఠీ భాషతో సహా దేశంలోని అన్ని ప్రధాన భాషల్లోనూ విద్యను ప్రభుత్వం ప్రమోట్ చేస్తోంది" అని ప్రధాని అన్నారు.మహారాష్ట్ర యవత మరాఠీలోనే హైయర్ ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, మెడికల్ స్టడీస్ చేస్తున్నరని చెప్పారు. లిటరేచర్ అనేది సమాజానికి అద్దంలాంటిదని, సమాజానికి ఒక నిర్దేశకత్వం చూపుతుందని వివరించారు.మిగతాది 2లో...

## కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా




**హైదరాబాద్,ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి:**
కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం వాయిదా పడింది. సమావేశానికి తాము హాజరుకాలేమని, వాయిదా వేయాలని ఏపీ అధికారులు కోరారు. దీంతో సమావేశాన్ని సోమవారానికి బోర్డు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించామని అధికారులు వెల్లడించారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్నదని, వెంటనే అడ్డుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. రెండు ప్రాజెక్టుల పరిధిలో 35 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో బోర్డు చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన శుక్రవారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేసింది. అయితే ఏపీ విజ్ఞప్తితో సమావేశం వాయిదాపడింది. మిగతాది 2లో...

## జగన్ ఐ ప్యాక్ డ్రామాలను ప్రజలు నమ్మరు

పాపాలను ప్రశ్నిస్తారనే అసెంబ్లీకి రానంటున్నారు

జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి:**
మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఐ ప్యాక్ డ్రామాలను ప్రజలు నమ్మరని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. అధికారంలో ఉండగా చేసిన తప్పులను ప్రశ్నిస్తామనే భయంతోనే జగన్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. పోలీసులను బెదిరించే నీచ రాజకీయాలకు జగన్ తెర లేపారని మండిపడ్డారు.మిగతాది 2లో...



## గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?

గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై షర్మిల స్పందన

రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దాలంటూ అభ్యర్థుల డిమాండ్

ఏపీపీఎస్సీ మొండిగా వ్యవహరించాల్సిన అవసరం ఏమొచ్చిందన్న షర్మిల

**విజయవాడ ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి:**
గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. గ్రూప్-2 అభ్యర్థులతో చంద్రబాబు ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. 2023 డిసెంబరు 11వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. మిగతాది 2లో...



## కూటమి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేస్తోంది

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని

వైసీపీ నేతలు, కార్యకర్తల ఫోన్ నెంబర్లు సేకరిస్తున్నారని మండిపాటు

చంద్రబాబు బంధువు ఈ పనులు చేస్తున్నారని ఆరోపణ



# మిర్చి రైతులకు ఊరట..

## మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్లో 25 శాతం ఉన్న సీలింగ్ ఎత్తివేత!

మిర్చి ఉత్పత్తి వ్యయం మార్కెట్ ధరకు మధ్య తేడా సవరింపు

ఢిల్లీలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్తో సమావేశం

హాజరైన కేంద్రమంత్రులు రామ్మోహన్నాయుడు, పెమ్మసాని



**న్యూఢిల్లీఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి:**
: ఏపీలో మిర్చి రైతులకు భారీ ఊరటలభించింది. మిర్చి రైతులకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ఢిల్లీలో కేంద్రమంత్రులతో విస్తృత చర్చలు జరుపు తోంది. ఈ క్రమంలోనే కేంద్ర వ్యవసాయ శాఖ ఇవాళ ఢిల్లీలో కీలక సమావేశం నిర్వహించింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు. పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ లో 25 శాతం ఉన్న సీలింగ్ను ఎత్తివేసేందుకు, 75 శాతం మేర కొనుగోలుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించింది. మార్కెట్ ధర ఉత్పత్తి వ్యయం మధ్య తేడాను కేంద్రం భరించనుంది. ఏపీ మిర్చి అంత ర్జాతీయ మార్కెట్ ఎగుమతులపైనా కేంద్రం హామీ ఇచ్చింది.మిగతాది 2లో...

## జగన్‌తో కేసీఆర్ దోస్తీనే జల దోపిడీకి కారణం

రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

జగన్‌కు కేసీఆర్ పంచభక్ష పరమాన్నం పెట్టారని రేవంత్ రెడ్డి విమర్శ

తెలంగాణ జల దోపిడీకి అక్కడే అంకురార్పణ జరిగందన్న ముఖ్యమంత్రి

కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే పంచాయితీ ఉండకపోయేదన్న రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి:**
కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఇప్పుడు చంద్రబాబుతో పంచాయితీ ఉండకపోయేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రగతి భవన్‌లో జగన్‌ను అధికార లాంఛనాలతో ఆహ్వానించి, పంచభక్ష పరమాన్నం పెట్టారని విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతల ద్వారా తెలంగాణ జల దోపిడీకి అక్కడే అంకురార్పణ జరిగిందని ఆరోపించారు. "ఈ పాపం మీది కాదా కేసీఆర్" అని ప్రశ్నించారు.
మిగతాది 2లో...

# ఆప్కో, కో ఆప్టెక్స్ సంస్థల మధ్య అవగాహన

## రూ.9.20 కోట్ల మేర వస్త్రాల విక్రయానికి ఎంవోయు -తమిలనాడు మంత్రి సమక్షంలో మంత్రి సవిత ఒప్పందం

,విజయవాడఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి:

చేనేత వస్త్రాల విక్రయానికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన ఆప్కో, కో ఆప్టెక్స్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది రూ.9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని ఆప్కో, కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలో బయ్యర్, సెల్లార్ మీట్‌లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో రెండు సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత వస్త్రాలకు మార్కెట్ విస్తరణలో భాగంగా తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్‌తో ఆప్కో ఒప్పందం చేసుకుంది.ఈ ఒప్పందంతో తమిళనాడుకు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్‌లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు. త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోవాలని ఆంధప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.మొత్తంగా రాష్ట్రంలోని చేనేత కార్మికులకు 365 రోజులు పని కల్పించే లక్ష్యంలో భాగంగా మరో కీలక ముందుడగు పడింది. ఆంధప్రదేశ్, తమిళనాడుకు చెందిన ఆప్కో, కో ఆప్టెక్స్ ఏజెన్సీలు తమ షోరూమ్ ల్లో రెండు రాష్ట్రాల చేనేత వస్త్రాలు విక్రయించుకునేలా ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది రూ.9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని ఆప్కో, కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలో శుక్రవారం జరిగిన బయ్యర్, సెల్లార్ మీట్ లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో ఆప్కో, కో ఆప్టెక్స్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధితో పాటు చేనేత ఉత్పత్తులకు విస్తృతమైన మార్కెట్ సదుపాయం కల్పించడానికి రాష్ట్ర



ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ నగరాల్లో ఆప్కో ఆధ్వర్యంలో చేనేత ఎక్స్ పోలు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తూ వస్తోంది. చేనేత కార్మికులకు నేటి తరం అభిరుచులకు అనుగుణంగా డిజైన్లు, దుస్తుల తయారీపై శిక్షణ ఇస్తూ, తయారైన చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల చేనేత సంస్థలతో కూడా ఒప్పందాలు కుదుర్చుకోవాలని నిర్ణయించింది. ఏపీ, తమిళనాడుకు చెందిన చేనేత,జౌళిశాఖ మంత్రులు సవిత, గాంధీ సమక్షంలో ఆప్కో ఎండీ పావనమూర్తి, కో ఆప్టెక్స్ ఎండీ దీపక్ జాకబ్ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ ఒప్పందంతో తమిళనాడుకు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు. కో ఆప్టెక్స్, ఆప్కో మధ్య రూ.20 లక్షలు, ట్రిచీ, మదురై, తిరుచెన్ గోడ్ సర్కిల్, అరబిందో టైక్స్ టైల్స్ మధ్య రూ.1.25కోట్లు, సాలెమ్ సర్కిల్, శ్రీ సుదర్శన్ సిల్క్ మధ్య రూ.కోటి, ఈరోడ్ సర్కిల్, బళభద్ర నర్సింహామూర్తి సంస్థ మధ్య రూ.50 లక్షల మేర ఒప్పందం కుదిరాయి. వాటితో మరిన్ని ఏపీ, తమిళనాడుకు చెందిన సంస్థల మధ్య ఒప్పందాలు కుదిరియి. త్వరలో మిగిలిన రాష్ట్రాలకు చెందిన చేనేత సంస్థలతోనూ ఒప్పందం చేసుకోడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆప్కో, కో ఆప్టెక్స్ ఒప్పందంతో ఏపీకి చెందిన చేనేత కార్మికులకు ఎంతో లబ్ది కలుగనుంది. నేతన్నల దగ్గర తయారవుతున్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం లభిస్తోంది. కో ఆప్టెక్స్ కు చెందిన చేనేత వస్త్రాలు డబుల్ క్లాత్ బెడ్‌షీట్‌లు (కింగ్ సైజు), టర్కీ టవల్స్ (బ్లీచ్డ్ మరియు డైడ్), డోర్‌మ్యాట్‌లు, ఆరని సిల్క్ చీరలు, పళని టై, డై చీరలను ఆప్కో షో రూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన మంగళగిరి కాటన్, జరీ చీరలు, రాజమండ్రి కాటన్ చీరలు, బందర్ కాటన్ చీరలు, వెంకటగిరి కాటన్ చీరలు, మాధవరం కాటన్ చీరలు, సిల్క్ చీరతో పాటు ఇతర చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్ ల్లో విక్రయిస్తారు. ఏపీతో పాటు తమిళనాడు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కో ఆప్టెక్స్ షో రూమ్ లో చేనేత వస్త్రాలను విక్రయించుకునే సౌలభ్యం కలుగుతుంది. దీనివల్ల ఉత్పత్తవుతున్న సరకును ఎప్పటికప్పుడు అమ్మకం కావడం వల్ల నేతన్నలకు ఆర్థికంగా ఎంతో లబ్ది కలుగుతుంది. చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంగా కూడా నెరవేరబోతోంది. విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన బయ్యర్, సెల్లార్ మీట్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ లో తమిళనాడు ప్రభుత్వం కో ఆప్టెక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆ రాష్ట్ర మంత్రి ఆర్.గాంధీతో కలిసి పరిశీలించారు. చీరలు, ఇతర చేనేత వస్త్రాలను నాణ్యతను, ధరలను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన చేనేత, జౌళి శాఖ కార్యదర్శి వి.అమృతవల్లి, డైరెక్టర్ మేఘూశ్వేరి రవికుమార్, ఏపీ చేనేత, జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు, చేనేత సొసైటీలు, పలు వాణిజ్య సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఐ ప్యాక్ డ్రామాలను ప్రజలు నమ్మరు

(మొదటి పేజి తరువాయి

గుడివాడ టీడీపీ కార్యాలయంలో మంత్రి రవీంద్ర శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... దళిత సోదరుని కిడ్నాప్ చేస్తే కేసులు పెట్టరా? అని ప్రశ్నించారు. ప్రజలు గుడ్డలూడదీసి రోడ్డుమీద నిల్చోపెట్టిన... జగన్ ప్రవర్తనలో మార్పు రావడం లేదని ఆక్షేపించారు. జగన్ ఏం మాట్లాడుతున్నాడో ఎవరికి అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర మంత్రితో సీఎం చంద్రబాబు మాట్లాడారని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉందని అధికారులు చెప్పిన... రాజకీయ స్వార్థానికే జగన్ మిర్చి యార్డ్‌కు వెళ్లారని అన్నారు. పెయిడ్ ఆర్టిస్టులను రైతులుగా నిలబెట్టి... ఐ ప్యాక్ చేత జగన్ చేస్తున్న డ్రామాలను ప్రజలు ఛీ కొడుతున్నారని విమర్శించారు. మాజీ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యలకు మంత్రి రవీంద్ర కౌంటర్ ఇచ్చారు. బూతులు మాట్లాడటానికైతే ఉద్యోగం అవసరం.. ప్రజాసేవ చేయడానికి ఉద్యోగం కావాలా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షం, అధికారంలో ఉన్న... ప్రజలకు జవాబుదారీగానే తాము పని చేశామని స్పష్టం చేశారు. అవినీతి, అరాచకాలు, విధ్వంసంతో నాశనమైన కృష్ణాజిల్లా... ఖ్యాతిని తిరిగి తీసుకువచ్చేందుకు కూటమి నేతలంతా కలిసి కష్టపడుతున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?

(మొదటి పేజి తరువాయి

"న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని అంటున్నారు. రోస్టర్ విధానంలో తప్పుల తడకతో ఝూర?ండ్ తరహాలో నోటిఫికేషన్ రద్దయి ఉద్యోగాలు పోయిన పరిస్థితులు ఇక్కడ కూడా ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారు. తప్పులు సరిదిద్దాలని అభ్యర్థులు కోరుతున్నారు. మరోవైపు అడ్వొకేట్ జనరల్ సైతం తప్పులు ఉన్నాయని కోర్టులో ఒప్పుకుంటే... హడావిడిగా ఈ నెల 23న పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. ఏపీపీఎస్సీ మొండిగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏంటి? రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళనలు చేస్తుంటే వారి విజ్ఞప్తిని పట్టించుకోరా? రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దే అంశంపై మెయిన్స్ పరీక్ష నిర్వహణపై కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలి. ఆందోళనలో ఉన్న గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులను పిలిచి చర్చించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎం చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం" అంటూ షర్మిల ట్వీట్ చేశారు. గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళన చేపడుతున్న వీడియోను కూడా పంచుకున్నారు.

## పవన్ కల్యాణ్ పై అనుచిత పోస్టు.. కేసు నమోదు

విజయవాడఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి:

ఇతరులను కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వారిపై కేసులు నమోదవుతున్నప్పటికీ... కొందరు మాత్రం తమ బుద్ధిని మార్చుకోవడం లేదు. తమకు నచ్చని వ్యక్తులపై అనుచిత పోస్టులు పెడుతూనే ఉన్నారు. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై హర్షవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి ఎక్స్ వేదికగా పెట్టిన పోస్ట్ కలకలం రేపుతోంది. కుంభమేళాలో తన భార్య అనా, కుమారుడు అకీరా నందన్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, టీటీడీ సభ్యుడు ఆనందసాయిలతో కలిసి పవన్ కల్యాణ్ పుణ్యస్నానాలు ఆచరించిన సంగతి తెలిసిందే.

వీరు పుణ్యస్నానాలు చేస్తున్న ఫొటోను మరో సినీనటుడు సంపూర్ణేశ్ బాబుతో పోలుస్తూ హర్షవర్ధన్ రెడ్డి ఒక ఫొటోను పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్ పై జనసైనికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జనసేన నేత రిషికేశ్ కావలి టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రిషికేశ్ ఫిర్యాదు మేరకు కావలి పోలీసులు కేసు నమోదు చేశారు.

# జగన్ తో కేసీఆర్ దోస్తీనే జల దోపిడీకి కారణం

(మొదటి పేజి తరువాయి)

"ఈ పాపం మీది కాదా కేసీఆర్" అని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి చెప్పులు మోసింది, ఊడిగం చేసింది కేసీఆర్ కాదా అన్నారు.నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్ వేల కోట్ల రూపాయలు మింగారని ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలు పెట్టి ప్రాజెక్టు కడితే అది కూలిపోయిందని మండిపడ్డారు. లగచర్లలో గొడవ పెట్టాలని చూశారని, కలెక్టర్‌ను చంపాలని చూశారని సంచలన ఆరోపణలు చేశారు. మా పాలమూరు ప్రాంతానికి పరిశ్రమలు రావొద్దా? ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు.గట్టిగా కొడతానని కేసీఆర్ ఇటీవల అంటున్నారని, కొట్టడానికి అదేమైనా ఫుల్లా? హాఫా? అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కొట్టాల్సింది తనను కాదని, తప్పు చేస్తున్న ఆయన కొడుకు, అల్లుడిని కొట్టాలని వ్యాఖ్యానించారు. గట్టిగా కొడితే తమ పార్టీ కార్యకర్తలు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని నిలదీశారు. కేసీఆర్‌కు ఎంపీ పదవి పాలమూరు ప్రజల బిక్షే అన్నారు.ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో దోపిడీకి పాల్పడ్డారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన చోటే ఓట్లు అడగాలని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని, అందుకు తాము సిద్ధమని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న చోట కాంగ్రెస్ ఓట్లు అడుగుతుందని, డబుల్ బెడ్రూంలు ఉన్న చోట బీఆర్ఎస్ అడగడానికి సిద్ధమా? అని సవాల్ చేశారు. పాలమూరు పేదరికాన్ని చూపించి కేసీఆర్ మార్కెటింగ్ చేసుకున్నారని ఆరోపించారు. తనపై కోపంతో కేసీఆర్ పాలమూరుపై కక్ష కట్టారని విమర్శించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్టులపై తాను దృష్టి సారించానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కృష్ణా నీటిని తరలించుకుపోతుంటే కేసీఆర్ మౌనంగా ఉన్నారని విమర్శించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవలేదని, 2024 లోక్ సభ ఎన్నికల్లో ఎంపీ సీట్లు ఒక్కటి కూడా రాలేదని గుర్తు చేశారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదు,

# ఇంటర్ హాల్‌టిక్కెట్లు విడుదల

## వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు ఇంటర్ బోర్డు వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి:

త్వరలో ఇంటర్మీడియట్ పరీక్షల ప్రారంభం కానున్న క్రమంలో హాల్ టికెట్లను ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం విడుదల చేసింది. మార్చి 1, 3వ తేదీల నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అయితే ఇంటర్మీడియట్ పరీక్షల హాల్‌టికెట్లను వాట్సప్ గవర్నెన్స్‌లో అందించేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన విషయం విధితమే. ఇక ఇంటర్మీడియట్ బోర్డు అఫీషియల్ వెబ్‌సైట్ నుంచి సైతం వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కార్యదర్శి తెలిపారు. ఇటీవల ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధంచిన హాల్ టికెట్లను సైతం వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయం కల్పించింది ప్రభుత్వం. ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ కలిపి దాదాపు 10 లక్షల మందికి పైగా విద్యార్థులు.. పరీక్షకు హాజరుకానున్నారు. అయితే ఫీజులు చెల్లించ లేదంటూ విద్యార్థులకు ప్రైవేటు కాలేజీలు హాల్ టికెట్లు జారీ చేయకుండా.. ఆపేయడం వంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వాట్సప్ నంబరు 9552300009 ద్వారా ఇంటర్ హాల్‌టికెట్లను సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మరోవైపు 10వ తరగతి విద్యార్థులు సైతం వాట్సప్‌లోనే హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే విధంగా విద్యాశాఖ చర్యలు చేపడుతోంది. ఇంటర్మీడియట్ పరీక్షలు ఫస్ట్ ఇయర్ మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. ఇవి మార్చి 19వ తేదీతో ముగియనున్నాయి. అలాగే ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు మార్చి 3 నుంచి 20వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి.

## కూటమి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేస్తోంది

విజయవాడ ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి:

కూటమి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడుతోందని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. తన ఫోన్ ను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తల ఫోన్ నెంబర్లను సేకరిస్తున్నారని దుయ్యబట్టారు. తమ పార్టీకి చెందిన గ్రామ స్థాయి నాయకుల భార్యల ఫోన్ నెంబర్లను కూడా సేకరిస్తున్నారని... వాళ్ల ఫోన్ నెంబర్లతో ఏం పని అని ప్రశ్నించారు. విజయవాడ జైల్లో ఉన్న వల్లభనేని వంశీని... ఆయన భార్య పంకజశ్రీ, పేర్ని నాని, ఇతర వైసీపీ నేతలు ఈరోజు ములాఖత్ ద్వారా పరామర్శించారు. అనంతరం మీడియాతో పేర్ని నాని మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫోన్లు ట్యాప్ చేసి బెదిరించాలని చూస్తున్నారని పేర్ని నాని మండిపడ్డారు. తాము భయపడే ప్రసక్తే లేదని చెప్పారు. విజయవాడ రమేశ్ ఆసుపత్రి వద్ద ఆఫీసు పెట్టి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు బంధువైన ప్రకాశ్ అనే వ్యక్తి అనధికారికంగా ఈ పనులు చేస్తున్నాడని ఆరోపించారు. తప్పులు చేస్తున్న వాళ్లందరినీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు.

## కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా

(మొదటి పేజి తరువాయి)

అయితే కృష్ణా, గోదావరి జలాలను ఏపీ తరలించుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించిన విషయం తెలసిందే. 666 టీఎంసీలకు గాను ఏపీ ఇప్పటికే 657 టీఎంసీలను వినియోగించుకున్నదని, తెలంగాణకు 343 టీఎంసీలకు గాను 220 టీఎంసీలు మాత్రమే వినియోగించుకోవడం ప్రభుత్వ అసమర్థతేనని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కారు కండ్లు తెరిచి రైతుల పంటలు కాపాడలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. ఆంధప్రదేశ్‌కు నీటి విడుదలను వెంటనే బంద్ చేయించాలని డిమాండ్ చేశారు.

## భాషల మధ్య ఎలాంటి శత్రుత్వం లేదు..

(మొదటి పేజి తరువాయి) రిటరరీ సదస్సులు, సంస్థలు ఈ దిశగా కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద భాషా వైవిధ్యం కలిగి ఉందని, భాషా వైవిధ్యం మన ఐక్యతకు ప్రాథమిక ఆధారమని మోదీ అన్నారు. జాతీయ విద్యావిధానంతో త్రిభాషా సూత్రాన్ని విధించే ప్రయత్నంలో తమపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తున్నరంటూ తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్, డిప్యూటీ సీఎం ఉదయనిధి విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# మిర్చి రైతులకు ఊరట..

(మొదటి పేజి తరువాయి)

ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశామన్నారు. దిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మిర్చి ఎగుమతులు, ఏపీ మిర్చికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే అంశంపై భేటీలో చర్చించామని అన్నారు. సమస్య చెప్పిన వెంటనే కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించారు. ఎగుమతిదారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చుకు మధ్య తేడా పరిశీలిస్తామన్నారు. ఏపీలో మిర్చి రైతులు కష్టాల్లో ఉన్నారని చెప్పాం. రాయలసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాల మిర్చి రైతులకు లబ్ది కలిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తితో ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి చర్యలు చేపట్టినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని, మిర్చి ఎగుమతులు పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. మిర్చి రైతుల సమస్యలపై శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మిర్చి ఉత్పత్తి వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం




లెక్కిస్తే రూ. 11,600 వచ్చిందని.. అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులకు అందేలా చర్యలు తీసుకుంటు న్నారని వెల్లడించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడం లేదన్నారు. మిర్చి ఎగుమతులు పెంచడం గురించి కూడా ఇవాళ్టి సమావేశంలో చర్చించామన్నారు. రాష్ట్రంలో మిర్చి రైతులు, ఎగుమతిదారులతో సదస్సు పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సదస్సు ద్వారా వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి పెడతామన్నారు. మిర్చి రైతుల ఆదాయం ఎలా పెంచాలన్నదే అందరం ఆలోచిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు నాయుడు నేరుగా ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తెచ్చారన్నారు. రైతుల కష్టం తెలిసిన వ్యక్తి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అని.. నిన్న ఢిల్లీలో లేనప్పటికీ మధ్యప్రదేశ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ సీఎంతో మాట్లాడారని తెలిపారు. ఈరోజు ఢిల్లీ వచ్చిన వెంటనే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారన్నారు.మార్కెట్ రేటుకు, రైతుల పెట్టుబడి వ్యయానికి మధ్య ఉన్న గ్యాప్‌ను కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఆదుకోవాలని చూస్తున్నామన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని రూ. 11,600 కంటే ఎక్కువగా నిర్ణయించాలని ఐసీఏఆర్‌ను కోరినట్లు చెప్పారు. మిర్చి ఎక్స్‌పోర్ట్స్ గతంలో జరిగినట్టు ఇప్పుడు జరగడం లేదని అన్నారు. మిర్చి పంట సేకరణను అత్యవసరంగా చేయిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్స్ స్కీం కింద 75? వరకు పొడిగిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఏపీలో మిర్చికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద క్వింటాల్‌కు 11600 లేదా ఉత్పత్తి వ్యయం జోడించి రూ.12,000

పైచిలుకు ధరను అందించాలని అడిగామన్నారు. ధర విషయంలో ఐసీఏఆర్ అధికారులకు కేంద్రమంత్రి ఆదేశాలిచ్చారని.. ఎగుమతులను స్థిరీకరించే అంశంపైన సమావేశంలో చర్చకు వచ్చిందన్నారు. ఎగుమతుల సమస్యను పరిష్కరించడానికి ఎగుమతి దారులతో సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మిర్చి రైతుల విషయంలో వీలైనంత త్వరగా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా

# దద్దరిల్లిన నంద్యాల

**-వక్ఫ్ బిల్లును టిడిపి మరియు జేడీయూ ప్రభుత్వం వ్యతిరేకించాలని ధ్వజమెత్తిన ముస్లిం సమాజం.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21
వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఎస్ డి పి ఐ ఆధ్వర్యంలో నంద్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఎస్ డి పి ఐ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు మహమ్మద్ షఫీ సాబ్ మాట్లాడుతూ, ఈ బిల్లు వక్ఫ్ బోర్డుల స్వయం ప్రతిపత్తిని ప్రమాదంలో పెట్టి, ముస్లిం సమాజం తమ ధార్మిక ఆస్తులపై స్వాధీనం కోల్పోవడం మరియు వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో ఇతరులు జోక్యం చేసుకోవడంలో ఈ బిల్లు మార్గం చూపుతుందని హెచ్చరించారు. ఎస్ డి పి ఐ జాతీయ కమిటీ మెంబర్ ప్రొఫెసర్ సయ్యద సాదియ మాట్లాడుతూ ఈ బిల్లు వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు స్థానిక వక్ఫ్ బోర్డుల ప్రభావవంతమైన వ్యవహారాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు. "వక్ఫ్ సవరణ బిల్ వక్ఫ్ ఆస్తుల స్వాతంత్రాన్ని మరియు ముస్లిం సమాజం హక్కులను ఈ బిల్లు నాశనం చేస్తుందని ఈ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టడాన్ని భారతదేశ ముస్లిం సమాజం ఏ మాత్రం సహించబోదని ప్రజల హక్కులను కాలరాసే ఎటువంటి వల్ల చట్టాలు వచ్చినా కూడా ఎస్ డి పి ఐ పార్టి వ్యతిరేకిస్తుందని ఈ బిల్లును తిరస్కరించేంతవరకు మా పోరాటాలు మా నిరసనలు తెలుపుతామని బిజేపి ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు సెక్యులర్ వాదులు, ఉలమాలు, మహిళలు, ప్రముఖులు, సమానత్వం కోరుకునే శాంతియుత వాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని వక్ఫ్ బిల్లు కు వ్యతిరేకంగా వారి గళాన్ని వినిపించారు.

## శాస్త్రవేత్తల సేవలు చిరస్మరణీయం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి**



**ఆంధ్ర ప్రగతి డోన్ ఫిబ్రవరి 21:**
ఫిబ్రవరి 21 న ప్రసిద్ధిగాంచిన మన భారతీయ శాస్త్రవేత్త శాంతి స్వరూప్ భట్నాగర్ జయంతి సందర్భంగాడోన్ పట్టణం నందు సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో ప్రసిద్ధిగాంచిన మన భారతీయ శాస్త్రవేత్త శాంతి స్వరూప్ భట్నాగర్ జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లడుతూమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటలో ఎక్సరే సాకర్యం కల్పించాలి.

**-భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ.-జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్**




ఆంధ్ర ప్రగతి వెలుగోడు ఫిబ్రవరి 21:
నంద్యాల జిల్లా వెలుగోడు మండలం లో వున్న ప్రభుత్వ హాస్పిటలో లక్షలాది రూపాయలు పోసి తీసుక వచ్చిన ఎక్సరే మిషన్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుక వచ్చి ప్రజల బాధలను తీర్చాలని భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు అనంతరం వెలుగోడు పట్టణంలోనీ ప్రభుత్వ హాస్పిటల్ లో సమస్యలు తీస్తవెసుకొని కూర్చున్నాయని వారు ఆరోపించారు. రోగుల పట్ల సమన్వయంతో మెలగాలని అక్కడికి వచ్చే రోగులకు సరైన వైద్యం మందులు మాత్రలు అందజేయాలని వెలుగోడు పట్టణంలో ఏదయినా ప్రమాదం సంబవించినప్పుడు ఎక్సరే కోసం నంద్యాల పట్టణం లేకపోతే ఆత్మకూరు పట్టణానికి వెళ్లి ప్రైవేట్ హాస్పిటలలో జోబులు గుల్ల చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కనుక ఇక్కడి ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని అందుకు సంబందించిన టెక్నీషియల్ ను ఏర్పాటు చేసి ఎక్సరే సాకర్యం ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని వారు డిమాండ్ చేశారు.

## జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో వర్గీకరణను వేగవంతం చేసి అమలు చేయాలి.



ఆంధ్ర ప్రగతి ఎమ్మిగనూరు ఫిబ్రవరి 21:
నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లపై చారిత్రాత్మకమైన తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఉప వర్గీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పించింది కాబట్టి కోటాల్లో సబ్ కోట తప్పు కాదని సుప్రీంకోర్టు తెలియజేయడమైనది. వర్గీకరణకు అనుకూలమని ఇప్పటికే కోర్టుకు తెలిపిన కేంద్రం ఇంతవరకు చాలా రాష్ట్రాలలో కూడా వర్గీకరణ అమలు చేయలేకపోతోంది. కాబట్టి కేంద్రం కూడా చొరవ తీసుకొని ఉప వర్గీకరణకు ఆయా రాష్ట్రాలు ముందడుగు వేసేలా చర్యలు చేపట్టాలని అలాగే ముఖ్యంగా లిఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఎస్సీ వర్గీకరణ కు ఇచ్చిన హామీని రాబోయే అసెంబ్లీ సమావేశాలలో బిల్లును ప్రవేశపెట్టి వెంటనే అమలు చేసే దిశగా అడుగులు వేయాలని నాయకులు కోరారు. అలాగే డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు మార్చిలో తీపి కబురు అందించి అదే నోటిఫికేషన్ లో ఉప వర్గీకరణ రిజర్వేషన్ ను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎస్ నాయకుడు ప్రసన్నకుమార్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు కలగొట్ల యేసు రాజు సంజన్న రాజు సుంకన్న లు పాల్గొన్నారు.

## ప్రజల నాయకుడు కౌన్సిలర్ సోమశేఖర్ రెడ్డి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:**
నంద్యాల పట్టణంలో రెండురోజులుగా మంచినీటి పైప్ లైన్ సమస్య ఉందని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో వార్డులో ప్రజలు నిటీసమస్యకు ఇబ్బందులు కలగకుండా గత రెండు రోజులుగా వార్డుల్లో పర్యటించారు. మంచినీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించారు. ప్రజలు నేటికీ ఇబ్బందులు కలగకుండా మంచినీటి ట్యాంకర్ల ను తెప్పించి అవసరం ఉన్న ప్రాంతాల్లో మంచినీటిని అందించడంతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వార్డుల్లో సమస్యలు ఆయన దృష్టికి తీసుకొస్తే ఎన్ని పనులు ఉన్నా మా ఇంటికి వచ్చి సమస్యను అడిగి తెలుసుకొని ఒక్క రూపాయి ఆశించకుండా పనులు చేస్తున్నారని మీలాంటి వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అభినందిస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా సమస్య ఉందని చెపితే వెంటనే సమస్య పరిష్కారం చేస్తున్నారని ఇలాంటి నాయకులు ఉంటే పేద ప్రజలకు సమస్యలు ఉండవని పేర్కొంటున్నారు. మంచినీటి సమస్యే కాకుండా ఏ సమస్య వచ్చినా నేను ఉన్నాను అంటూ ముందుండి సహాయం చేస్తున్నారని కొందరు మహిళలు చెప్పడం విశేషం. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో రేషన్ బియ్యం రాకపోవడంతో ఆయన దృష్టికి తీసుకొనిన్పోవడంతో రెవెన్యూ అధికారులతో మాట్లాడి రేషన్ సక్రమంగా వచ్చే విధంగా చేశారన్నారు.

## మహానంది దేవస్థానం టెండర్లను రద్దు పరచాలి.

**-ఏపీ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు వై నాగ శేషు డిమాండ్.**




ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 21: మితిమీరిన దేవస్థానం టెండర్లతో మహానంది దేవస్థానానికి రావలసిన భక్తులకు వెన్నులో వణుకు పుట్టే పరిస్థితి ఏర్పడడం చాలా బాధాకరమైన విషయం గతంలో వాహన టోల్గేట్ వివరాల్లోకి వెళితే మితిమీరిన కాంపిటేషన్ తో అధికమైన రేట్లకు పాడి ఆ భారాన్నంతా దేవస్థానానికి వస్తున్న వాహన ధరలపై భారం వేస్తూ అలాగే టెంకాయల విషయంలో కానీ ఊదిబత్తిల విషయంలో కానీ నవగ్రహ దీపారాధన విషయంలో కానీ లక్షల్లో టెండర్లు వేసి ఆ భారాన్ని వచ్చిపోయే భక్తులపై వేయటం ఎంత మాత్రం సమంజసం కాదు అని అందుకే ఈ దేవస్థానం టెండర్లు మొత్తం రద్దుపరిచి దేవస్థానం వారే ఒక రేటు ఏర్పాటు చేసి దేవస్థానం పరిధిలోనే నడిపించాలని దీని కారణంగా పదిమందికి ఉద్యోగాలు కూడా ఏర్పాటు చేయడానికి వెసులుబాటు ఉంటుంది అలాగే దేవస్థానానికి వచ్చిపోయే భక్తులపై అధిక భారం తగ్గి ఆలయ చరిత్ర మసకబారకుండ ఉంటుందని తెలియజేశారు. అలాగే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేసి మహానందిలో ధరలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వీటన్నిటి పై విజిలెన్స్ డిపార్టెంటతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులను ప్రభుత్వ పెద్దలను ఏపీ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు వై నాగ శేషు కోరారు.

## హిందూ ముస్లిం క్రిస్టియన్ సమాజానికి కేటాయించిన స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్











ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:
నంద్యాల పట్టణం నందమూరి నగర్ వైఎస్సార్ నగర్ నందు నివసిస్తున్న దాదాపు 20 వేల మంది ప్రజల కొరకు హిందూ ముస్లిం క్రిస్టియన్ సమాజానికి కేటాయించబడ్డ స్మశాన వాటిక స్థలాన్ని వార్డు ఇంచార్జి దేరెడ్డి శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సందర్శించడం జరిగింది.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో నందమూరి నగర్ వైయస్సార్ నగర్ ప్రాంత అభివృద్ధిని గాలికి వదిలేయడంతో ఈ ప్రాంతంలో కనీస మౌలిక వసతులు లేక రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీరు సౌకర్యం లేక, వీధి దీపాలు లేకపోవడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ గెలిచిన వెంటనే మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్ చొరవతో నందమూరి నగర్ మరియు వైఎస్ఆర్ నగర్ ప్రాంతంలో రోడ్లు , డ్రైనేజీని వ్యవస్థను సరిదిద్దేందుకు శంకుస్థాపన చేసి శరవేగంగా పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వార ఇక్కడి వేలాది ప్రజల కొరకు కేటాయించిన హిందూ, ముస్లిం , క్రిస్టియన్ స్మశానవాటిక స్థలాన్ని పరిశీలించి, గత పాలకులు ఈ స్థలాన్ని కనీసం సర్వే జరిపి సరిహద్దులు కూడా వేయ్యలేని దయనీయ పరిస్థితిలో ఉండిపోయారన్నారు. తద్వారా ఈ ప్రాంతంలో దాదాపు 20,000 మంది హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరులు ఇండ్లలో ఎవరైనా చనిపోతే వారి మృతదేహాన్ని తీసుకొని ఎక్కడో పట్టణంలోని దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ పరిస్థితిని చూసి చలించిపోయి ఎన్ఎండి ఫిరోజ్ అక్కడికక్కడే ప్రభుత్వాధికారులకు ఈ సమస్యను తెలియజేసి తక్షణం ఈ స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేయించి హిందూ , ముస్లిం , క్రిస్టియన్ సోదరులకు సమానంగా విభజించి వారికి ప్రహరీ గోడలు నిర్మించి హక్కు పత్రాన్ని అందించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చి ఈ సామూహిక స్మశాన వాటికను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఇక్కడి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని హామీనిచ్చారు. అదేవిధంగా నందమూరి నగర్ మరియు వైయస్సార్ నగర్ ప్రాంతాన్ని పట్టణానికి తగ్గట్టు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వారికి తెలిపారు.
ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, పాస్టర్లు, మౌలానాలు ముస్లిం సోదరులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముల్లాన్ పెట ఉర్దూ పాఠశాల లో ఘనంగా

# జరిగిన మాతృభాష దినోత్సవ వేడుకలు.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:**
మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీం ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని ముల్లన్ పేట్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుర్ రహీం అధ్యక్షతన ఉర్దూ భాష దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా ఆకుమల రహీం మాట్లాడుతూ ఉర్దూ భాష మధురమైన భాష, ఉర్దూ భాష ఐక్యతకు నిదర్శనమని అన్నారు. నంద్యాలలో 2018 సంవత్సరంలో టిడిపి హాయంలోనే ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశారు. ఏడు 7సంవత్సరాలు గడిచిన కానీ ఇప్పటివరకు ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కాలేజీ కు సొంత భవనం లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక బాలాజీ కాంప్లెక్స్ లో గల వక్ఫ్ బోర్డు స్థలములో నిర్మించబడ్డ ఇఖ్రా భవనము గత ఏడు సంవత్సరాల నుండి ఖాళీగా ఉన్నది. కావున వెంటనే ఉర్దూ విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యం గల ఇఖ్రా భవనములో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసే బోధన తరగతులు నిర్వహించుటకు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎల్ఎండి ఫరూక్ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాదులో మౌలానా అబుల్ కలాం ఆజాద్ సెంట్రల్ ఉర్దూ యూనివర్సిటీ మరియు కర్నూలు లో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ చెందుతుందన్నారు. ఈరోజు మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ లోగో లో ఉర్దూ భాష స్థానం కల్పించే, ప్రతి జిల్లాలో ఉర్దూ టాన్స్లేటర్ పోస్ట్ భర్తి చేసే ప్రక్రియను అమలు చేస్తూ రాష్ట్రంలో రెండో అధికార భాష ఉర్దూను పకడ్బందీగా ప్రణాళిక ప్రకారము అమలు చేయుటకు ప్రభుత్వ పాలకులు, సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉర్దూ భాష అభివృద్ధికి అమలు చేయాల్సిన అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపు పొందిన విద్యార్థులకు అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీం, ఇతర అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలపై పోరాట కమిటీ జిల్లా అధ్యక్షులు మహబూబ్ బాషా, చిరు వ్యాపారుల సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, ప్రజా స్వయం పరిరక్షణ ఐక్యవేదిక సంస్కృత విభాగం జిల్లా కన్వీనర్ శివరామిరెడ్డి, రహంతుల్లా పెద్ద సంఖ్యల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## హమాలీల కూలి రేట్ల నిధులను విడుదల చేయకపోతే

# తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:
సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లు పెంచి వెంటనే ఇవ్వాలని, 13 నెలలుగా పెండింగ్లో ఉన్న కూలీల నిధులను వెంటనే విడుదల చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రెండవ రోజు సివిల్ సప్లై గోడౌన్ హమాలీ కార్మికులు ఎమ్. ల్. యస్ పాయింట్ దగ్గర నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి గోపాల్, స్వాములు తో పాటు మరో ముప్పై ఐదు మంది కార్మికులు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, యూనియన్ కార్యదర్శి గోపాల్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు కావస్తున్న నేటి వరకు గత ప్రభుత్వం పెంచిన కూలిరెట్ల ను విడుదల చేయడంలో నిర్లక్ష్యం తగదని



వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 13 నెలలుగా పెండింగ్లో ఉన్న కూలీల నిధులను విడుదల చేయకపోవడం వలన అమాలి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ప్రతి ఒక్కరికి ప్రతినెల బియ్యం సరఫరా కావాలంటే రేయింబవళ్లు కష్టపడుతున్న కూలీల పట్ల ఇంత నిర్లక్ష్యం సరైంది కాదని అందరికీ బియ్యం సరఫరా చేసి కడుపు నింపుతున్న కూలీల పట్ల కడుపు నింపాల్సిన ప్రభుత్వం కడుపు మాడుస్తుందని పనిచేయండి అని నిమ్మకు నిరెత్తినట్లు నిర్లక్ష్యంగా ఉండడం సరైంది కాదని, ఇప్పటికే పెండింగ్లో ఉన్న ఈపీఎఫ్ కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె ఈనెల 28 వరకు నిర్వహించడం జరుగుతుందని అప్పటికి పరిష్కారం కాకపోతే మార్చి 7న విజయవాడలోని డిఎం కార్యాలయం ముట్టడి చేయడం జరుగుతుందని, అప్పటికి దిగి రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులంతా నిరవధిక సమ్మె కైనా దిగాల్సి వస్తుందని ప్రజల ఇబ్బందులు పడతారని ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకత వస్తుంది వెంటనే ప్రభుత్వం కళ్లు తెరిచి సివిల్ సప్లై హమాలీ కూలిరేట్లను పెంచి వెంటనే అమలు చేయాలని అన్నారు.

## శ్రీ చైతన్య విద్యా సంస్థ పై చర్యలు తీసుకోవాలి.
### -ఏఐఎస్ఎఫ్



ఆంధ్ర ప్రగతి పత్తికొండ, ఫిబ్రవరి 21:
స్థానిక శ్రీ చైతన్య విద్యాసంస్థ పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పత్తికొండ డిప్యూటీ తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక శ్రీ చైతన్య విద్యాసంస్థలు డాన్స్ ప్రోగ్రామ్స్ మరియు ఫ్రెషర్స్ పార్టీల పేరుతో విద్యార్థులతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఒక్కొక్క విద్యార్థితో క్లాస్ లను బట్టి 500 నుంచి 1500 వరకు వసూలు చేస్తూ విద్యార్థులపై భారం మోపుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ ఫీజులు కట్టడమే భారంగా ఉంటే.. ఇలా పార్టీ ల పేరుతొ అక్రమంగా డబ్బులు వసూలు చేయడం దారుణమని, ఈ విషయంపై సంబంధిత మండల విద్యాశాఖ అధికారులకు తెలియజేసినా వారు స్పందించడం లేదని, తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి శ్రీ చైతన్య విద్యా సంస్థపై చర్యలు తీసుకొని విద్యార్థులతో వసూలు చేసిన డబ్బులను వెనక్కి ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శివ, పట్టణ కార్యదర్శి రమేష్, తాలూకా ఉపాధ్యక్షులు దస్తగిరి, ఏకానంద తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి
### -డ్వామా పిడి వెంకటసుబ్బయ్య కు వినతి పత్రం.



ఆంధ్రప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:
నంద్యాల జిల్లా వ్యాప్తంగా గత ఎనిమిది వారాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బయ్య కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తక్షణమే పరిష్కారమయ్యే సమస్యలను, పరిష్కరిస్తామని ,బిల్లులు ఇతర సమస్యలు పై దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం సుధాకర్ ,జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు దేవిడ్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని ,కూలీలు పనిచేసే చోట మౌలిక సదుపాయాలు కల్పించాలని,జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని, ప్లే షిప్పులు పనిముట్లు ఇవ్వాలని ,కూలీల అభిప్రాయం మేరకే మేటి లను ఎన్నుకోవాలని సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని జిల్లాలో వలసలు నివారించడానికి తక్షణమే అన్ని గ్రామాలలో ఉపాధి పనులు కల్పించాలని ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది. వీటిని పరిష్కారం చేయకపోతే రాబోవు కాలంలో ఉపాధి కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సుబ్బరాయుడు, చెన్నయ్య, దిబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యక్తిత్వ వికాస కార్యక్రమము.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఫిబ్రవరి 21:
నంద్యాల పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో శుక్రవారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ వారి ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మరియు పడకండ్ల. సుబ్రమణ్యం కె.మాధవి (నేషనల్ వైస్ ప్రెసిడెంట్ )మహేంద్ర.కోటకొండ గోపీనాథ్.తప్ప కె.కె. దామోదర్ విచ్చేశారు. కె.మాధవిమాట్లాడుతూ.. దినమంతా మనం చేసే పని సంతోషంగా చేయాలని ఆక్టివిటీ ద్వారా టార్గెట్ లను ఎలా జయించాలి అని తెలియజేశారు. దామోదర్ మాట్లాడుతూ పాటల ద్వారా యాక్టివిటీల ద్వారా పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు చక్కని విజయ రహస్యాలను గురించి తెలియజేశారు. గోపీనాథ్ తప్ప



మాట్లాడుతూ సమయపాలన గురించి పిల్లల విజయాలకు అడ్డుగా ఉన్న సందేహాలను గురించి మరియు అలవాటు వేసనంగా మారితే పతనం ఉంటుంది అని తెలియజేశారు మహేంద్ర కోటకొండ గారు మాట్లాడుతూ నవభారత భావి పౌరులు నేటి విద్యార్థులే అని కథల ద్వారా పిల్లలకు అర్థమయ్యేలాగా అనేక మోటివేషనల్ విషయాలను తెలియజేశారు వ్యక్తిత్వ వికాసమునకు సంబంధించి అనేక మంచి విషయాలను గురించి తెలియజేసి విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసమును పెంపొందించినందులకు కరెస్పాండెంట్ ఎం.జి.వి.





రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత ముఖ్యఅతిథితులకు ప్రత్యేక అభినందనలను తెలియజేశారు.



# సారా బట్టీలపై ఎక్సైజ్ దాడులు.

ఆంధ్ర ప్రగతి పాణ్యం ఫిబ్రవరి 21: పాణ్యం సమీపంలోని సుగాలి తాండ కొండగుట్టల్లో సారా భట్టీలపై దాడులు చేసినట్లు నంద్యాల ఎక్సైజ్ సిఐ కృష్ణమూర్తి పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఆదేశాల మేరకు నవోదయ 2 లో భాగంగా దాడులు నిర్వహించమన్నారు . ఇందులో భాగంగా 600 లీటర్ల సారా తయారీ ఉపయోగించే బెల్లం ఉటా ధ్వంసం చేశామన్నారు. దీంతోపాటు ఐదు లీటర్ల నాటు సారని కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు పారిపోయారన్నారు. త్వరలో వారిని పట్టుకుంటామని పేర్కొన్నారు. నాన్ డ్యూటీ పెయిడ్ మద్యంతోపాటు గంజాయి ఇతర డ్రగ్ క్రయ విక్రయాలకు సంబంధించి సమాచారం అందజేస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. నాటు సారా ,మద్యం, గంజాయి, డ్రగ్స్ క్రయవిక్రయాలు అక్రమ రవాణాపై సుగాలి తండాలో అక్కడి ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. వీటన్నింటికీ దూరంగా తాండావాసులకు ఉంటే ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయ సహకారాలు అందజేయడానికి ఉన్నత స్థాయి అధికారుల ద్వారా కృషి చేస్తామని నవోదయ 2 లో భాగంగా కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కార్యక్రమం సుగాలి తండాలో చేపట్టినట్లు ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై బ్రహ్మయ్య సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.



# కృష్ణానది యాజమాన్య బోర్డు విజయవాడలో ఏర్పాటు చేస్తే.. రాయలసీమకు ఉరితాడే..!

**-కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులోనే ఏర్పాటు చేయాలి.**

**-ముఖ్యమంత్రి చంద్రబాబు కు విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:
కృష్ణా నది యాజమాన్య బోర్డును విజయవాడలో ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనపై రాయలసీమ సాగునీటి సాధన సమితి, ప్రజా, రైతు సంఘాలు భగ్గుమన్నాయి. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరందించేటప్పుడు ఆ ప్రాంతానికి శ్రీశైలం ప్రాజెక్టుతో అనుబంధం తెగిపోయినప్పుడు కృష్ణానది యాజమాన్య బోర్డును శ్రీశైలం ప్రాజెక్టు ఉన్న కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయాలి. కానీ అధికార పార్టీల కేవలం తమ రాజకీయ స్వార్థం కోసం వెనుకబడిన రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను తుంగలో తొక్కి విజయవాడలో ఏర్పాటు చేయడానికి పూనుకుంటే ఇదేమని ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం కేసులకు భయపడి నోరుమూసుకుందని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆరోపిస్తోంది. 2021 లో అప్పటి వైసిపి ప్రభుత్వం కృష్ణా నది యాజమాన్య బోర్డును విశాఖలో ఏర్పాటు చేయాలని ప్రకటించినప్పుడు తెలుగుదేశం పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు విజయవాడ వేదికగా కర్నూలులోనే కె.ఆర్.ఎం. బి ని ఏర్పాటు చేయాలని తీర్మానం చేసారని నేడు అదే తెలుగుదేశం పార్టీ అధికార పీఠం ఎక్కగానే మాటమార్చి విజయవాడలో ఏర్పాటు చేస్తామని ప్రకటించడం ఆ పార్టీ నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ నెల 9, 10 తారీఖులలో విజయవాడలో అఖిలపక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయకత్వంలో అఖిలపక్ష నాయకులు జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడుని కలిసి కె ఆర్ ఎం బి ని కర్నూలులో ఏర్పాటు చేయకపోతే రాయలసీమకు ఉరితాడు వేసినట్లేనని, వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కె ఆర్ ఎం బి ని కర్నూలులో ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ కేవలం తమ రాజకీయ స్వార్థం కోసం విజయవాడలో ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ ప్రకటనపై బొజ్జా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నదీ జలాల సక్రమ నీటి పంపిణీకి, ఏ ఆర్ ఎం బి ప్రవేశ పెట్టిన శ్రీశైలం ప్రాజెక్టు రూల్ కర్వ్ అమలు కావాలంటే కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం నంద్యాలలో మహాత్మాగాంధీ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి, ప్రజా సంఘాలు, రైతు నాయకులు నిర్వహించారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి నీటి హక్కుల వినియోగంలో పాలకుల వైఫల్యం వలన రాయలసీమ తీవ్రంగా నష్టపోతోందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం శ్రీశైలం ప్రాజెక్టుకు 1562 టీఎంసీ ల నీరు వచ్చి చేరితే సాగర్ కు హక్కు వున్న 264 టిఎంసి ల నీరు దిగువకు వదిలి మిగిలిన నీటిని శ్రీశైలం రిజర్వాయర్ లో నిల్వ వుంచాల్సిన ప్రభుత్వం 1200 టిఎంసి ల నీటిని దిగువకు వదిలి శ్రీశైలాన్ని ఎండగట్టి రాయలసీమ గొంతు కోసారని తీవ్రంగా విమర్శించారు. సాగర్ ఆయకట్టుకు ఎన్ని నీళ్ళివ్వాలో అన్ని నీళ్ళను మాత్రమే విద్యుత్ ఉత్పత్తి ద్వారా నీటిని విడుదల చేయాలని చట్టంలో స్పష్టంగా ఉన్నప్పటికీ చట్టాన్ని ఉల్లంఘించి వందలాది టిఎంసి ల నీటిని దిగువకు వదలడం ఏ మేరకు సబబని, చట్టాలను గౌరవించాల్సిన ప్రభత్వమే చట్ట ఉల్లంఘనలకు పాల్పడటాన్ని ప్రజలు హర్షించరని, ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా అని బొజ్జా ప్రశ్నించారు. విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని తరలిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు తెలంగాణ ప్రభుత్వానికి దాసోహపడుతున్నాయని ఇది కేవలం తెలంగాణలో తమ రాజకీయ అస్తిత్వం కోసం ఒక పార్టీ, ఆస్తుల భద్రత కోసం ఇంకొక పార్టీ తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాయలసీమ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నాయని ఎండగట్టారు. కృష్ణా జలాలలో సక్రమ నీటి పంపిణీ జరుగాలన్నా, రూల్ కర్వ్ అమలు కావాలన్నా, తెలంగాణా జల దోపిడిని నిలువరించాలన్నా కృష్ణా నది యాజమాన్య బోర్డును కర్నూలులోనే ఏర్పాటు చేయాలని బొజ్జా డిమాండ్ చేశారు. కె ఆర్ ఎం బి ని విజయవాడలో ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం ప్రకటనపై రాయలసీమ సమాజం తీవ్ర ఆందోళనకు గురవుతోందని, రాయలసీమ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకుని కర్నూలులో ఏర్పాటు అయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. రాయలసీమ ప్రజాప్రతినిధులు కె ఆర్ ఎం బి ని కర్నూలులో ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రి పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కె ఆర్ ఎం బి కర్నూలులో ఏర్పాటుకై ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అందులో భాగంగా ఈ నెల 25 న వేలాదిమంది ప్రజలతో నంద్యాల పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నామని బొజ్జా ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో కేడిసిసి డైరెక్టర్ బెక్కం రామసుబ్బారెడ్డి, మిల్క్ డైరీ డైరెక్టర్ ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక కన్వీనర్ ఆకుమల్ల రహీం, సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, కార్మిక నాయకులు షణ్ముఖరావు, నిమ్మకాయల సుధాకర్, రైతు నాయకులు జయరామిరెడ్డి, కొమ్మా శ్రీహరి, ముక్కమల్ల భాస్కర్ రెడ్డి, నసరుల్లాఖాన్, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, జూపల్లె గోపాల్ రెడ్డి,
సౌదాగర్ ఖాసీం మియా, రామ నారాయణ రెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ శివరామిరెడ్డి, గాయకులు చిన్న నారాయణ గౌడ్, ప్రజాసమస్యల పోరాట కమిటీ అధ్యక్షులు మహబూబ్ భాష పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జగన్ ఇంకా సీఎం అన్న భ్రమలోనే ఉన్నాడు..!

-అసెంబ్లీకి రాకుండా జగన్నాటకాలు.

-11 సీట్లు ఇచ్చినా జగన్ వైఖరిలో మార్పు లేదు.

-వ్యవస్థలను సర్వనాశనం చేసిన జగన్ కు మాట్లాడే అర్హత లేదు.

-జగన్ వ్యవహార శైలిపై విరుచుకుపడిన మంత్రి ఫరూక్.




ఆంధ్ర ప్రగతి రాజమండ్రి ఫిబ్రవరి 21:
రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలన్నిటిని సర్వనాశనం చేసిన జగన్ ఇంకా తాను ముఖ్యమంత్రి అనే భ్రమలోనే ఉన్నాడని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విరుచుకుపడ్డారు. శుక్రవారం రాజమహేంద్రవరం లోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో అర్బన్, రూరల్ నియోజకవర్గాలకు చెందిన ముస్లిం సంఘాల నాయకులతో మంత్రి ఫరూక్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి సమావేశమయ్యారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో మైనార్టీలకు జరిగిన అన్యాయం, సంక్షేమ నిధులను కేటాయించకపోగా టిడిపి ప్రభుత్వం హయాంలో విడుదల చేసిన నిధులను కూడా నిలిపివేసి వైసిపి చేసిన అరాచక చర్యలపై ముస్లిం సంఘాల నాయకులకు మంత్రి ఫరూక్ వివరించారు. ఎన్నికల్లో వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడుతూ ఆ పార్టీకి ప్రజలు 11 సీట్లు ఇచ్చినా జగన్ కు, ఆ పార్టీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వ హయాంలోనే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని 2014-2019 లో కేటాయించిన నిధులతో చేపట్టిన పలు నిర్మాణాలు చివరి దశలో ఉన్నప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఆ నిర్మాణాలను పూర్తి చేయకుండా మైనారిటీల సంక్షేమాన్ని అణగదొక్కిందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా బడ్జెట్లో నిధుల కేటాయింపుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్న విషయాన్ని స్పష్టం చేశారు. ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ కు ఇంకా బుద్ధి రాలేదన్నారు. గుంటూరు మిర్చి యార్డుకు ఎన్నికల కమిషన్ నిబంధన ఉల్లంఘించి వెళ్లి షో చేసిన జగన్, తనకు భద్రత కల్పించలేదని , అధికారులను బట్టలూడదీస్తానని బెదిరించడం చూసిన రాష్ట్ర ప్రజలందరూ జగన్ నైజం ఇంకా మారలేదని అసహ్యించుకుంటున్నారని మంత్రి ఫరూక్ అన్నారు. ముఖ్యమంత్రిగా వ్యవస్థల్ని నాశనం చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని మూడు దశాబ్దాల వెనక్కి నెట్టిన జగన్ ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు అసెంబ్లీకి కూడా రాలేని స్థితిలో ఉన్నాడని ఎద్దేవా



చేశారు. ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో ఆ 11 సీట్లు కూడా వైసిపికి రావని అన్నారు. మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. మైనార్టీలను ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు కార్యాచరణ బద్ధ ప్రణాళికతతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. అనంతరం మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ను ముస్లిం సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.


# శిల్పా మహిళా సహకార్ మహిళల అభ్యుదయానికి కృషిచేస్తుంది.

### -కౌన్సిలర్ నాగిని రవిసింగారెడ్డి



ఆంధ్రప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:
శిల్పా సేవాసమితి ద్వారా చేపడుతున్న సేవాకార్యక్రమాల్లో భాగంగా గత 13 సంవత్సరాల నుండి నిరంతరాయంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వార పేద మహిళల అభ్యుదయానికి పాటుపడుతుందని బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శిల్పా సేవ సమితి కార్యాలయంలో 160 మంది మహిళలకు 24లక్షల12వేల రూపాయల విలువలగ రుణాలను చెక్కుల రూపేణా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ...గత 13 సంవత్సరాలుగా మహిళాభ్యుదయానికి పాటుపడుతూ...నిరంతరంగా సేవలను అందిస్తున్నామని తెలిపారు. రుణాలు పొందిన మహిళలు ప్రతి రూపాయిని సద్వినియోగం చేసుకోవాలని అభివృద్ధి కొరకు వినియోగించాలని కోరారు. అలాగే మహిళలు విద్యావంతులైతే కుటుంబం సమాజం, దేశం అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. శిల్పా సేవాసమితి ఆద్వర్యంలో అందించే వివిధ సేవాకార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# తిక్కస్వామి ఉరుసు లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవి.





ఆంధ్రప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21: నంద్యాల పట్టణం సాయిబాబ నగర్ లో వెలసిన హరత్ సయ్యద్ షా.. తిక్కస్వామి వారి ఉరుసు మహెూత్సవంలో శుక్రవారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అక్కస్వామివారికి దర్గా యందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా దర్గా కమిటీ సభ్యులు వారికి ఘనస్వాగతం పలికారు. ఈనెల 21వ తేది నుండి 24వ తేది వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్న తిక్కస్వామి ఉరుసు మహెూత్సవంలో భాగంగా 20వ తేది ఫకీరులచే గంధం, 21వ తేది శుక్రవారం ఉరుసు మహెూత్సవం రాత్రి 7గంటలకు హాజరైన భక్తులకు అన్నదానం, 10గంటలకు కవ్వాలి, 22వ తేది రాత్రి 7గంటలకు అన్నదానం, 10గంటలకు పౌరాణిక నాటకం నిర్వహించడం జరుగుతుంది. అలాగే 23 మరియు 24 తేదీలలో స్వామి వారి జార్తలతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తిక్కస్వామి దర్గా మందు ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, వైఎస్సార్సీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, రహంతుల్లా, రసూల్ ఆజాద్, దేవనగర్ బాష, జలీల్, పెద్ద కబీర్, చిన్న కబీర్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్...పేద ప్రజలకు దిక్సూచి లాంటిది.!

-ప్రధాని నరేంద్ర మోడీ చూపు..యువత భవిషత్తు వైపు.

-యువత బిజెపి ప్రభుత్వం వైపు చూస్తుంది.

-11 వ బడ్జెట్ విమర్శకుల నోళ్ళు మూయించిన బడ్జెట్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు దిక్సూచి లాంటిదని రాష్ట్ర క్రమశిక్షణా సంఘం అధ్యక్షులు పాకా సత్యనారాయణ అన్నారు. స్టేట్ బ్యాంక్ కాలనీలోని శ్రీ రామకృష్ణ పీజీ కళాశాల లో నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ ఆదేశాలమేరకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ పై ప్రముఖుల,మేదావులు,పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బడ్జెట్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాకా సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో నంద్యాలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. నవ నందుల నంద్యాల గడ్డ ఎంతో పవిత్రమైనది అన్నారు. నంద్యాల నుంచి రాష్ట్రపతి గా నీలం సంజీవరెడ్డి, ప్రధానిగా పి వి. నరసింహ రావు ప్రాతినిధ్యం వహించి భారతదేశంలో రాజకీయాలకు వేదిక చేశారన్నారు. బిజెపి ప్రభుత్వం లో ప్రధాని మోది హయంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు దిక్సూచి లాంటిదన్నారు. మోది ప్రభుత్వ హయంలో 11 బడ్జెట్లు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మోది మొదటి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు అభివృద్ధిలో భారతదేశం 11 స్థానంలో ఉండేదన్నారు. ప్రధాని మోది పాలనలో అభివృద్ధి చేయడంతో 3 వ స్థానానికి చేరుకుందని





అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశం లా పేరువచ్చిందని అన్నారు. ప్రపంచదేశాలకు మోది పెద్దన్నలా ప్రపంచదేశాలు ఆలోచిస్తున్నాయని పేర్కొన్నారు. భావితరాలకు దృష్టిలో పెట్టుకొని కుటుంబ పెద్దలా భారతీయుల అభివృద్ధికోసం ఆలోచన చేస్తున్న ఏకైక నాయకుడు మోది అన్నారు. గతంలో బడ్జెట్ కంటే 50 రేట్లు బడ్జెట్ పేదలకు ఉపయోగపడే బడ్జెట్ రూపొందించారన్నారు. నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మాట్లాడుతూ పేద,మధ్య తరగతి ప్రజలను,యువత,ఉద్యోగులను దృష్టిలోపెట్టుకొని రూపొందించిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు కల్గిందని అన్నారు. ప్రతి కుటుంబంలో ప్రతి నెల కుటుంబసభ్యులు బడ్జెట్ రూపకల్పన చేస్తారని, ప్రధాని మోది యావత్ భారతీయుల బడ్జెట్ ను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపొందించారన్నారు. నరేంద్ర మోదీ యువత భవిషత్తు వైపు చూస్తుంటే, యువత బిజెపి అభివృద్ధి వైపు చూస్తుందని అన్నారు. యువత దేశానికి సంపద సృష్టిస్తారాన్నారు. బిజెపి ప్రభుత్వం మంచి బడ్జెట్ రూపొందించడం తో విమర్శలు చేసేవారి నోళ్ళు మూత పడ్డాయన్నారు. సామాన్య,మధ్యతరగతి ప్రజలకు దృష్టిలో



పెట్టుకొని ఇన్ కం ట్యాక్స్ 12 లక్షలకు చేయడంతో ఉద్యోగులకు 68 శాతం వెసలుబాటు కలిగిందని పేర్కొన్నారు. పేద,మధ్య తరగతి ప్రజల జీవితాలు బాగుపడలనే ఉద్దేశంతో లక్ష కోట్ల రూపాయలు ఆదాయం తగ్గినా ప్రజల కళ్ళలో సంతోషం చూడాలన్నదే బిజెపి ప్రభుత్వ ఆశయం అన్నారు. వి. జే. కె. మూర్తి,మేడా మురళీధర్,ఇంటి ఆదినారాయణ , నిమ్మకాయల సుధాకర్ లు మాట్లాడుతూ సామాన్యులకు మెచ్చే బడ్జెట్ రూపొందించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర రెడ్డి,లక్ష్మి ప్రసన్న, ఇనుగూరి రమేష్ బాబు,లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహానందిలో రైతులకు విద్యుత్ సరఫరాలో మార్పు.



ఆంధ్ర ప్రగతి మహానంది,ఫిబ్రవరి 21:
మహానంది మండలం సబ్స్టేషన్ల పరిధిలోని రైతులకు రాత్రి 12 గంటలకు నుంచి ఉదయం 9 గంటల వరకు ఇచ్చే విద్యుత్ సరఫరా, ప్రతి 3 గంటల ఒకసారి ఇవ్వడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. శనివారం నంద్యాలలోని 220కేవి సబ్స్టేషన్లో మెయింటెన్స్ కారణంగా , గాజులపల్లెలో 2 ఫీడర్లు, బుక్కాపురంలో 2 ఫీడర్లు, మహానందిలో 1 ఫీడర్, తిమ్మాపురంలో 1 ఫీడర్లకు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు సహకరించాలని కోరారు.

# జర్నలిజంలో విలువలు పాటించాలి.!

## -విలువలతో కూడిన జర్నలిజంతోనే సమాజ మనుగడ. -రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 21:
ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో జర్నలిజం వృత్తిలో రాణించాలంటే విలువలు పాటించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం తాడేపల్లిలో క్యాంపు కార్యాలయం వద్ద డిప్లమా ఇన్ జర్నలిజం పూర్తి చేసిన యూట్యూబర్స్ కు ధ్రువీకరణ పత్రాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరిగింది. జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ (జయ్ యూనియన్) వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. సంజయ్ రెడ్డి, ప్రకాశం జిల్లా దర్శి పట్టణ సాదిక్ సాఫ్ట్ స్కిల్స్ నేతృత్వంలో మైనారిటి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జయ్ యూనియన్ యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ నిర్వహిస్తున్న జర్నలిస్టులకు 4 నెలల కాల వ్యవధిలో ఇంటర్మీడియట్ అర్హతతో సర్టిఫికేషన్ కోర్స్ ఇన్ జర్నలిజం, డిగ్రీ అర్హతతో ఒక సంవత్సర కాలం పరిమితి తో డిప్లొమా ఇన్ జర్నలిజం కోర్సు పై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఉత్తర్ణత పొందిన యూట్యూబ్ న్యూస్ ఛానెల్ జర్నలిస్టులను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. విలువలతో కూడిన జర్నలిజంతోనే సమాజం మనుగడ సాధిస్తుందని అన్నారు. జర్నలిజంలో పోటీ తత్వం నేపథ్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ శాటిలైట్ మీడియాలకు ధీటుగా డిజిటల్ రంగంలో కూడా యూట్యూబర్స్, యూట్యూబ్ ఛానళ్లు రాణిస్తున్నాయని అన్నారు. సమాచారాన్ని క్షణాల వ్యవధిలో ప్రజల చెంతకు వేగంగా చేరవేయడంలో డిజిటల్, సోషల్ మీడియా ముందు ఉన్నదని అన్నారు. అసత్య ప్రచారాలు, ప్రజలను తప్పు దోవ పట్టించే అంశాలను ప్రచారం చేయడాన్ని యూట్యూబర్లు, యూట్యూబ్ ఛానళ్లు పూర్తిగా తమకు తాముగా నియంత్రించుకొని, మెరుగైన సమాజం కోసం భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. జయ్ యూనియన్ రాష్ట్ర



వ్యవపస్థాపక ప్రధాన కార్యదర్శి సంజయ్ రెడ్డి మాట్లాడుతూ యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ నిర్వహిస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి మంత్రికి వివరించారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ కు ప్రభుత్వ గుర్తింపు, సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారని, మంత్రి నారా లోకేష్ కు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు, సమాచార శాఖ మంత్రి పార్థసారథికి వినతి పత్రాలు అందించామని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి సమస్యలను తెలియజేసేందుకు సహకారం అందించాలని కోరారు. యూట్యూబ్ ఛానల్ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:
మాతృభాషలు ఒక దేశ సాంస్కృతిక వారసత్వాన్ని భాషా వైవిధ్యాన్ని పెంపొందిస్తాయి. డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, ప్రముఖ కంటి వైద్యులు, నంద్యాల.
స్థానిక శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సదస్సు ఘనంగా జరిగింది. కార్యక్రమానికి రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల పట్టణం ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు వంటి మాతృభాషలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని. తల్లి భాషను గౌరవించడం మాట్లాడడం చదవడం చేయాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాల స్థాయిలో తెలుగు మాధ్యమంలో చదివినప్పుడు మాతృభాష పైన పట్టు ఏర్పడుతుందని చక్కగా మాట్లాడగలుగుతారని రాయగలుగుతారని అలాగే ఇంగ్లీష్ వంటి ఇతర భాషలలో కూడా రాణించగలుగుతారని అన్నారు. మన దేశము నుండి ప్రతి ఏటా కేవలం ఐదు శాతం ప్రజలు మాత్రమే ఉన్నత చదువులకు ఉపాధి కార్యక్రమాలకు విదేశాలకు వెళ్తున్నారని మిగతా 95% వారి వారి ప్రాంతాలలో స్థిరపడుతున్నారని కాబట్టి మాతృభాషలో విద్యార్థులకు చదువుకుంటే క్రమశిక్షణ దేశభక్తి భావజాలం ఏర్పడుతుందని అన్నారు. మారుతున్న కాలానికి తగిన విధంగా భాషలో కొత్తదనం వచ్చినప్పుడు ఆ భాషలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. బహుభాషా వాదం ప్రజల మధ్య అవగాహన పెంపొందించడానికి ఈ అంశాలను ప్రోత్సహించడానికి మాతృభాషల అవసరం ఎంతైనా ఉంది. మాతృభాషను ప్రేమించు పరభాషలను గౌరవించు ప్రాంతీయ భాషలలోనే సాంస్కృతిక



కళారూపాలైన బుర్రకథలు చెక్కభజన కోలాటం వంటి కళా రూపాలు విస్తృతి పొందుతున్నాయని అన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మాతృభాషల పట్ల విద్యార్థులకు అభిమానం ఆదరణ ఉండాలని సాంస్కృతిక వారసత్వం కొరకు ప్రజల మధ్య అవగాహనను కలిగించడం కొరకు ప్రాంతీయ భాషలను ప్రోత్సహించడం జానపద కళారూపాలు కళలు మరుగున పడిపోకుండా కాపాడాలి అంటే తెలుగు వంటి మాతృభాషలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 6000 భాషలు ఉండేవని ఇందులో ఎన్నో భాషలు అంతరించిపోయాయని పరిస్థితులు ఇలానే ఉంటే తెలుగు వంటి మాతృభాషలు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందని, విద్య ఉపాధి కోసం ఇంగ్లీషు మీడియంలో చదివిన తెలుగు వంటి కమ్మదనం అమ్మతనము కలిగిన భాషల పట్ల నిర్లక్ష్యం తగదని. విద్యా వ్యవస్థలో పాలన వ్యవస్థలో మాతృభాషలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యంగా ప్రజలకు విద్యార్థులకు తెలుగు భాష పట్ల అభిమానం ఆప్యాయత ఉండాలని అన్నారు. భాషల ఆధారంగా భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన మొదటి రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రమని అన్నారు. తెలుగు మీడియంలో చదువుకున్న ఎంతోమంది సివిల్ సర్వీస్ లలో విజయం సాధించి ఉన్నతమైన పదవులు పొందారని కాబట్టి కనీసం పాఠశాల స్థాయిలో అయినా మాతృభాషలో విద్యాభ్యాసం కొనసాగించాలని అన్నారు. రానున్న కాలంలో సాంకేతికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా కూడా మాతృభాషలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సందర్భంగా వ్యవహార భాషకు ఎంత ప్రాముఖ్యత కలిగించిన గిడుగు రామ్మూర్తి పంతులు గారిని గురజాల అప్పారావు గారిది స్మరించుకోవడం మన కర్తవ్యం. ఈరోజు మనము వాడుక భాషగా వ్యవహారిక భాషగా తెలుగును ఇంతవరకు ఘనంగా సరళంగా మాట్లాడుతున్నాం అంటే దానికి కారణం వంద సంవత్సరాల క్రితం జరిగిన వ్యవహారిక భాష ఉద్యమాలే కారణము. అలాగే ఆధునిక కాలంలో ఇంకా సాంకేతికంగా అంతర్జాలం పరికరాలను వాటిలో తెలుగు వంటి రీజనల్ భాషలను అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. కళాశాలలో ఏర్పాటుచేసిన ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థుల స్ఫూర్తి



పొంది మాతృభాష అయినా తెలుగు భాషా యొక్క గొప్పతనాన్ని గుర్తించి మీరు కూడా తెలుగు భాషలో కవితలు పాటలు పద్యాలు రాయటానికి పాటటానికి ప్రయత్నం చేయాలని ఆ దిశగా ప్రోత్సహించే ఉద్దేశంతో మీరు కూడా వేదికపైకి వచ్చి మాట్లాడే ప్రయత్నం చేయాలని అన్నారు.
అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రగతి రెడ్డి మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో ప్రాంతీయ భాషల ప్రాధాన్యత ఎంతో ఉన్నదని జాతీయ అంతర్జాతీయ వ్యవహారాలలో హిందీ ఇంగ్లీషుకు ప్రాధాన్యత ఇస్తూనే తెలుగు వంటి మాతృభాషలకు ప్రాధాన్యత ఉందని ఇది విద్యార్థులు గుర్తించాలని అన్నారు. తెలుగు వంటి భాషలలో ఎంతో సాహిత్యం ఉందని ఆ సాహిత్యాన్ని భావితరాలకు అందించాలంటే మాతృభాషను అంతరించిపోకూడదని భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవాలని తేనె లోలుకు మన భాష తెలుగు భాష, అజంత భాష, సంగీతత్వకమైన భాష తెలుగు అని అన్నారు.
కళాశాల ప్రిన్సిపల్ శ్రీ కె బి వి సుబ్బయ్య మాట్లాడుతూ ఒక భాష అంతరిస్తే ఆ భాషలో ఉన్న అపారమైన జ్ఞానం వారసత్వ సంపద నశించిపోతుంది. అందుకే అన్ని భాషలను కాపాడుకోవడం ద్వారా జీవవైవిధ్యాన్ని కాపాడుకోవచ్చు అని ఆ ఉద్దేశంతోనే యునెస్కో సాంస్కృతిక సంస్థ మాతృభాషల యొక్క ప్రాముఖ్యతను పెంచే ఉద్దేశంతో 2000 సంవత్సరంలో అంతర్జాతీయ మాతృభాష





దినోత్సవంగా జరుపుకోవాలని ఫిబ్రవరి 21వ తేదీని ప్రకటించినది. అప్పటినుంచి ఫిబ్రవరి 21వ తారీఖున అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా మనము జరుపుకుంటూ ఉన్నాము.
అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన విజయ్ కుమార్, జయలక్ష్మి, అశ్విని, రాధిక, నాయబ్ రసూల్, పరిమళ, రవికిరణ్, నాగ సులోచన విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం శతక పద్యాల పుస్తకాలను మెమెంటోలను గిఫ్టులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథిని డాక్టర్ విజయభాస్కర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యయన శాఖ అధ్యాపకులు డాక్టర్ లలితా సరస్వతి శ్రీ మోహన్ రావు, శ్రీమతి హిమబిందు, నిర్మల జ్యోతి,శ్రీకాంత్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.
జాతీయగీతం తో కార్యక్రమం ముగిసింది.

# ఆశా కార్యకర్తలకు కనీస వేతనం చెల్లించాలి

## -పని భారాన్ని తగ్గించాలి. -సీఐటీయూ డిమాండ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:
నంద్యాల జిల్లా కమిటీ సమావేశం స్థానిక నరసింహయ్య భవనంలో యూనియన్ అధ్యక్షురాలు నాగమణి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసు రత్నం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి రమణకుమారి మాట్లాడుతూ ఆశా వర్కర్స్ కు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని పని భారాన్ని తగ్గించాలని ప్రభుత్వ సెలవులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ కు రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాల పెంచి జీవో ఇవ్వాలని వారన్నారు. ఆశా వర్కర్స్ విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరియు అనారోగ్యంతో అర్థాంతంగా చనిపోతున్నారు ఆశా వర్కర్స్ కు ప్రభుత్వం గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. మరణించిన ఆశా వర్కర్స్ స్థానంలో వారి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆశా కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని



వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని వారు కోరారు. ఆశా కార్యకర్తకు ప్రభుత్వ సెలవులు మెడికల్ లీవు వేతనంతో కూడిన మేటర్నిటీ లివ్వులు అమలు చేయాలి ఆశా కార్యకర్తలకు మొబైల్ వర్క్ లో శిక్షణ ఇవ్వాలి రికార్డ్స్ లేదా ఆన్లైన్లో ఒక పనిని మాత్రమే చేయించాలి ఆశా కార్యకర్తకు రికార్డులు ప్రభుత్వమే ఇవ్వాలి ఆశలకు సంబంధం లేని పనులు చేయించరాదని వారు కోరారు. ఆశ కార్యకర్తలు చిన్నపిల్లలు గర్భవతులు బాలింతలకు వివిధ రోగాలతో ఉన్న ప్రజలకు నిత్యం సేవలు అందిస్తున్నారని ప్రభుత్వం వారి సేవలను గుర్తించి పెరుగుతున్న ధరను దృష్టిలో పెట్టుకొని కనీస వేతనాల జీవోను అమలు చేయాలని వారు కోరారు. ఆశా కార్యకర్తల నియామకల్లో రాజకీయ జోక్యం తొలగించాలని ప్రభుత్వమే నియమకాలు జరపాలని వారు డిమాండ్ చేశారు. గత 18 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. స్థానికంగా ఆశా కార్యకర్తలతో స్పూటం బాక్సులను పిహెచ్సి లకు ఇచ్చి పంపుతున్నారని ఎన్ సి డి సి సర్వే ఆశలతో చేయిస్తున్నారని వ్యాక్సిన్ బాక్సులు ఆశల ద్వారా తెప్పిస్తున్నారని ఈ పనులన్నింటికీ ఆశలకు సంబంధం లేదని జిల్లా డిఎంహెచ్వో వెంటనే చర్యలు తీసుకొని ఆశలకు సంబంధం లేని పనులు చేయించకుండా చూడాలన్నారు. నేటికీ ఆశా కార్యకర్తల పైన రాజకీయ జోక్యం పెరిగి వేధింపులకు గురి చేస్తున్నారని ప్రభుత్వం ఆశ కార్యకర్తలపై రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు లేకుండా చూడాలని వారి కోరారు. ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచుతామని గ్రాచుటీ అమలు చేస్తామని వాగ్దానం చేశారు ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు కావస్తున్న నేటికీ ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించలేదు. వెంటనే ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వరలక్ష్మి చెన్నమ్మ సువర్ణమ్మ కృపావతి మరియమ్మ హేమలత విజయలక్ష్మి షమీం చెన్నమ్మ మరియమ్మ లలితమ్మ సరోజనమ్మ చిన్నమ్మ విజయలష్మి రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ బాలల రక్షణ కమిటీ ల ఏర్పాటు



**కల్లూరు ఆంధ్ర ప్రగతి ఫిబ్రవరి 21:**
మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ గారి ఆదేశాల మేరకు DCPU యూనిట్ సిబ్బంది మరియు ఛైల్డ్ హెల్ప్ లైన్ -1098 సిబ్బంది కలిసి చిన్న టేకూరు గ్రామం మరియు లక్ష్మి పురం గ్రామాల్లో "గ్రామ బాలల రక్షణ కమిటీ"లను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, కన్వీనర్లు మరియు సభ్యులు కూడా పాల్గొన్నారు. కమిటీ గ్రామ స్థాయిలో 0-18 సం,, ల వయస్సు గల బాలబాలికల సమస్యల పట్ల నిరంతరం కృషి చేసి వారి య్నొక్క ఎదుగుదలకు దోహదం చేయాలనీ సర్పంచ్ లక్ష్మన్న కోరారు. అదే విధంగా పిల్లల సహాయార్థం కోసం పని చేసే టోల్ ఫ్రీ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్ -1098 కి సమాచారం అందించాలని డీసీపీయు సోషల్ వర్కర్ గీతావాణి కోరారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ -1098 సిబ్బంది డి.సుంకన్న , మహిళా పోలీసులు ఐశ్వర్య, పద్మావతి, కార్పొరేటర్ నారాయణ రెడ్డి, ఆశా వర్కర్లు, అంగన్ వాడి టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, యూత్ లీడర్స్ మరియు వార్డ్ మెంబర్లు మొదలగు వారు పాల్గొనటం జరిగింది.





# రీ సర్వే పనులు పకడ్బందీగా చేపట్టండి.

**-జిల్లా కలెక్టర్**
**శ్రీమతి రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల/ఉయ్యాలవాడ, ఫిబ్రవరి 21:
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా రీ సర్వే పనుల ప్రక్రియను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల, గ్రామస్థాయి సర్వేయర్లు, వీఆర్వోలను ఆదేశించారు. శుక్రవారం ఉయ్యాలవాడ మండలం ఎస్ కొత్తపల్లి, అల్లూరు గ్రామాలలో జరుగుతున్న రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గ్రామ సరిహద్దులు, బ్లాక్ సరిహద్దులు రీఫిక్స్ అనంతరం వారం రోజులు ముందస్తుగా రైతులకు నోటీసులు జారీ చేసిన తర్వాతే రీ సర్వే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సర్వే అధికారులను ఆదేశించారు. ఎస్ కొత్తపల్లి గ్రామంలోని రైతుల పొలాల్లో నిర్వహిస్తున్న సర్వే పనుల వివరాలు అడిగి తెలుసుకుంటూ భూముల రికార్డులను, భూ



కొలతలను పరిశీలించారు. పొలంలో ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ కొలతల ప్రకారం సర్వే చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 975.45 ఎకరాల విస్తీర్ణానికి గాను 657.64 ఎకరాల సర్వేను ఇప్పటివరకు పూర్తి చేశామని మిగిలిన 315.76 ఎకరాల విస్తీర్ణాన్ని సర్వే చేయాల్సి ఉందని ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజు కలెక్టర్ కు నివేదించారు. ఒక్కో గ్రామానికి 7 బ్లాక్‌లుగా విభజించి రోజుకు 20 నుంచి 25 ఎకరాలు సర్వే చేసేలా ప్రణాళిక చేశామన్నారు. మండల




సర్వేయర్‌తో పాటు గ్రామ సర్వేయర్లతో రెండు టీమ్‌లుగా ఏర్పాటు చేసి రైతుల సమక్షంలో రోవర్‌తో భూ రీసర్వే చేస్తున్నామని సర్వే ఎడి కలెక్టర్ కు వివరించారు. పెండింగ్ లో ఉన్న 315.76 ఎకరాల విస్తీర్ణ రీ సర్వే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీసర్వే అనంతరం రైతుల భూములుకు హద్దులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వే వల్ల పొలాల హద్దులను సరిచూసుకోవడమే కాక రైతులకు మేలు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు

## మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కమిషనర్ రవీంద్ర బాబు

**కల్లూరు ఆంధ్ర ప్రగతి ఫిబ్రవరి 21:** నగరంలో ప్రణాళికబద్ధంగా కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ బి.వై. రామయ్య, పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి, కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం 19వ వార్డు జోహరపురం రహదారిన రూ.50 లక్షలతో డిస్పోసల్



డ్రైనేజీ నిర్మాణానికి, రాంప్రియ నగర్‌లోని పార్కు స్థలానికి రూ.5 లక్షలతో ఆర్‌సిసి ప్లాంక్స్ ప్రహారీ నిర్మాణానికి, వెంకటాద్రి నగర్ నందు రూ.9.98 లక్షలతో సిసి డ్రైన్, కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కురుబ పరమేష్, ఎస్ఈ రాజశేఖర్, ఎంఈ శేషసాయి, డిఈఈ నరేష్, ఏఈ భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

శనివారం 22 ఫిబ్రవరి 2025

# టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ




**ముంబై :** టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారభించబోతోంది. ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది. మెల్లగా ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఇంత కాలం అధిక దిగుమతి పన్నుల కారణంగా టెస్లా కంపెనీ భారత్ లో కార్ల అమ్మకాలు చేపట్టలేదు. ఇప్పుడు ఇప్పుడు 40,000 డాలర్ల కంటే ఎక్కువ ధర ఉన్న హై-ఎండ్ కార్లపై కస్టమ్స్ సుంకాన్ని 110 శాతం నుంచి 70 శాతానికి కేంద్రం తగ్గించింది. దీంతో ఇండియాలో కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. . టెస్లా కంపెనీ కార్ల అమ్మకాలు మన దేశంలో ముందుగా మొదలవుతాయి. దీని కోసం ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన ఆ కంపెనీ కార్లను దిగుమతి చేసుకుంటారు. జర్మనీ ప్లాంట్ నుంచి కార్లను ఇండియాకు దిగుమతి చేయనున్నారు. టెస్లా పవర్ ఇండియా పేరుతో పాత బ్యాటరీలను రీకండిషన్ చేయడానికి, విక్రయించడానికి తన బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను ఇటీవలే ప్రారంభించింది. 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు. మస్క్ మాత్రం వ్యాపార ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల టెస్లా కారు ధరలు తగ్గడంతో పాటు పెద్ద మార్కెట్‌ను ఆకర్షించగలుగుతుంది. భారత్ ప్రభుత్వం కూడా ఈవీ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు అందిస్తున్నందున అవకాశాలు అందిపుచ్చుకోవాలని అకుంటోంది. టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన .. ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు టెస్లాను తమ రాష్ట్రానికి ఆహ్వానించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. భూమితో పాటు పారిశ్రామిక రాయితీలు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. మస్క్ పెట్టుబడి ప్రకటన చేశారు కానీ.. ప్లాంట్ పెడతారా.. ప్లాంట్ ఎప్పుడు పెడతారు అన్నది మాత్రం చెప్పలేదు. టెస్లా కోసం తెలుగు రాష్ట్రాలు కూడా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది. కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చినందున.. మరోసారి అలాంటి పెట్టుబడి తీసుకు వస్తే.. ఆటోమోబైల్ హబ్ గా మారే అవకాశం ఉంది. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకునే చాన్స్ ఉంది. అయితే గుజరాత్ కూడా రేసులో ఉంది. ఎలాన్ మస్క్ ఏ రాష్ట్రం వైపు మొగ్గ చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది. అన్ని రాష్ట్రాలు తమ రాష్ట్రంలోనే ప్లాంట్ పెట్టేలా ప్రయత్నించనున్నాయి. తెలంగణ కూడా గట్టిగా ప్రయత్నిస్తోంది.

# పార్టీ ఇమేజ్ కే కాషాయం ప్రాధాన్యం



**న్యూఢిల్లీ :** దేశ రాజధాని న్యూఢిల్లీకి తదుపరి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేశారు. న్యూఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా పేరును బీజేపీ ప్రకటించింది. బుధవారం సాయంత్రం రాజధానిలో బీజేపీ లేజిస్లేటివ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పేరును బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించింది. రేఖ గుప్తాను ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే రేఖాగుప్తా తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ వెంటనే సీఎం సీటును జాక్ పాట్ గా కొట్టేశారు. ఆమె షాలిమార్ బాగ్ అసెంబ్లీ నియోజక వర్గ నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో బీజేపీ 27ఏళ్ల కలను సాకారం చేసుకుంది.వాస్తవానికి బీజేపీలో సీఎంల ఎంపిక సాఫీగా కొనసాగుతుంది. ఎంత మంది సీనియర్లు సీఎం సీటు కోసం పోటీ పడినప్పటికీ వారందరినీ కూల్ చేసి.. ఆ పార్టీ పెద్దలైన మోదీ, అమిత్ షా ఎవరికి సీఎం పదవి అప్పగించాలని అనుకుంటారో వారికే అప్పగిస్తారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో రేఖా గుప్తాకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న రాజధాని ఢిల్లీకి ఫస్ట్ టైం ఎమ్మెల్యేను సీఎంగా బీజేపీ ప్రకటించడంతో రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనించాయి. చాలా మంది సీనియర్ నేతలను కాదని ఈమెకు బీజేపీ అధిష్టానం ఇంత ప్రియారిటీ ఇచ్చిందో అని ఆలోచనలో పడ్డారు. ఎమ్మెల్యేగా కూడా రాజకీయ అనుభవం లేని మహిళను సీఎం స్థానంలో కూర్చోబెట్టడంలో బీజేపీ హైకమాండ్ ప్లాన్ ఏంటని అనుకుంటున్నారు. రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి రాజకీయ వర్గాల్లో ఈ ప్రశ్నలు చక్కర్లు కొడుతున్నాయి.ఢిల్లీలో 48 స్థానాల్లో బీజేపీ గెలిచినప్పటి నుంచి ఢిల్లీ సీఎం వీళ్లు అవుతారంటూ చాలా మంది పేర్లు వినిపించాయి. కానీ బీజేపీ మొదటి నుంచే మహిళను సీఎం చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో బన్సూరీ స్వరాజ్, స్మృతీ ఇరానీ పేర్లు తెరమీదకు వచ్చాయి. కానీ అనూహ్యంగా రేఖా గుప్తా పేరును బీజేపీ హైకమాండ్ ప్రకటించింది. సీఎం పదవి కోసం చాలా మంది వారసులు పోటీ పడ్డారు. కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మతో పాటు సుష్మస్వరాజ్ కూతురు కూడా లైన్లో ఉన్నారు. కానీ వారందరినీ కాదని రేఖా గుప్తాను అవకాశం ఇచ్చారు.అంతకు ముందు మహారాష్ట్ర, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో కూడా ఊహించని పేర్లను ప్రకటించారు మోదీ, షా. మధ్యప్రదేశ్ సీఎంగా శివరాజ్ సింగ్ చౌహాన్ ను కాదని మోహన్ యాదవ్ ను సెలక్ట్ చేశారు. చౌహాన్ కు మధ్యప్రదేశ్ లో భారీ క్రేజ్ ఉంది. అయినా సరే ఆయనను కేంద్రానికే పరిమితం చేశారు. కొత్త నాయకత్వానికి అవకాశం అందించారు. రాజస్థాన్ లో వసుంధర రాజే వంటి వారు గట్టిగా ఒత్తిడి తెచ్చినప్పటికీ భజన్ లాల్ శర్మకు ఛాన్స్ ఇచ్చారు. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవీస్ కు అవకాశం ఇవ్వడానికి ఆయన సీఎంగా చేసి.. డిప్యూటీ సీఎంగా ఉండటానికి ఏ మాత్రం సంకోచించకపోవడమే కారణం. హర్యానాలో కూడా నాయబ్ సింగ్ సైనీకి అవకాశం కల్పించారు.మోదీ, అమిత్ షాల వెనుక ఈ సెలక్షన్ పద్ధతి పార్టీ బలోపేతం కావాలి కానీ నాయకులకు వ్యక్తిగత ఇమేజ్ పెరగకూడదన్న కారణం ఉందని అనుకోవచ్చు. బీజేపీ ప్రస్తుత ముఖ్యమంత్రులంతా కూడా ఓ రకంగా పాపులారిటీ లేని వారే. ఒక్క ఆదిత్యనాథ్ మాత్రమే ప్రస్తుతం కాస్త ఇమేజ్ ఉన్న ముఖ్యమంత్రి. పార్టీ కన్నా ఎక్కువగా ఏ నేత బీజేపీలో పాపులర్ కాకూడదన్నది బీజేపీ అగ్రనేతల వ్యూహం అని అంటున్నారు.

# లక్ష కోట్లతో ఇండియా అప్పు తీరిపోతుందే




**న్యూఢిల్లీ :** చదువుతుంటే సినిమా గుర్తుకు వస్తోంది కదూ. కానీ పై ఉపోద్ఘాతం సినిమా గురించి కాదు. కాల్పానిక సాహిత్యం అంతకన్నా కాదు. మొత్తంగా బ్యాంకుల్లో ఉండిపోయిన డబ్బు.. ఎవరు తీసుకోవడానికి ముందుకు రాని డబ్బు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వేల కోట్లు ఉన్నాయి.. అవి సంవత్సరాలుగా అందులోనే మూలుగుతున్నాయి. ఓ నివేదిక ప్రకారం చాలామంది డబ్బులను పొదుపు చేసి మర్చిపోవడంతో అవన్నీ కూడా ఇన్ ఆక్టివ్ మోడ్ లోకి వెళ్లిపోతాయి. దీనినే బ్యాంకింగ్ పరిభాషలో నిర్వహణ లేని సొమ్ము అని పిలుస్తారు. అయితే క్లెయిమ్ చేయని డబ్బు కొన్ని వేల కోట్ల వరకు ఉంటుందట. ఆ డబ్బు సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, టర్మ్ డిపాజిట్లు, లైఫ్ ఇన్సూరెన్స్ వంటి పాలసీల్లో ఉందట. బ్యాంకు డిపాజిట్లలో 62,000 కోట్లు, స్టాక్స్ లో 25 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్స్ లో 35వేల కోట్లు, ఈపీఎఫ్ లో 48 వేల కోట్లు, ఇన్సూరెన్స్ లో 21,500 కోట్ల రూపాయల నగదు ఉందట. ఇదంతా కలిపి లక్ష కోట్లు పై మాటే ఉందట.. అయితే ఈ డబ్బును కేంద్రం తీసుకోవడానికి అవకాశం లేకపోవడంతో అలానే ఉంటున్నదట. నిబంధనలు అందుకు అంగీకరించకపోవడంతో ఆ డబ్బు చాలా సంవత్సరాలుగా ఇన్ యాక్టివ్ మోడ్ లో ఉంటున్నదట.యాక్టివ్ మోడ్ లో ఉన్న డబ్బును ప్రభుత్వం తీసుకోవడానికి ఉండదు. నిబంధనలు కూడా అందుకు అంగీకరించవు. ఆ డబ్బును ఇతర మార్గాలకు మళ్లించే అవకాశం కూడా లేదు. ఆ డబ్బును ఏం చేస్తారనేది ఇప్పటివరకు తెలియదు. అయితే ఈ డబ్బు కనుక ప్రభుత్వం చేతికి వస్తే చాలావరకు అప్పు తీరుతుంది.. ప్రస్తుతం మన దేశపు అప్పు లక్షల కోట్లను దాటింది. ప్రభుత్వాలు పంచుట పథకాలకు పన్నులను మళ్లిస్తున్న నేపథ్యంలో కీలక రంగాలకు కేటాయింపులు లేకుండా పోయాయి. ఫలితంగా అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు తేవాల్సి వస్తోంది. ఆ అప్పులను దీర్ఘకాలిక వడ్డీ కింద చేర్చి.. ప్రతి ఏడాది కిస్తీల మాదిరిగా చెల్లించాల్సి వస్తోంది. అయితే ప్రభుత్వానికి గనక ఇలా మూలుగుతున్న డబ్బు చేరితే అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టవచ్చు. లేదా దేశం తెచ్చిన అప్పును కొంతలో కొంత తీర్చవచ్చు.. దానివల్ల ప్రభుత్వాలకు పన్నులు పెంచే అవకాశం ఉండదు. ధరలను పెంచే అవకాశం ఉండదు. పైగా పన్నులను తగ్గించవచ్చు. ధరల స్థిరీకరణ పై కూడా సమగ్రమైన నిర్ణయం తీసుకోవచ్చు. అయితే ఈ డబ్బు కొన్ని సంవత్సరాలుగా అలానే ఆయా విభాగాలలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ఈ డబ్బు గనుక ప్రభుత్వం తీసుకోవాలి అనుకుంటే నిబంధనలను సరళతరం చేయవచ్చు. అయితే ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఇంత డబ్బు మూలుగుతున్న విషయం బయటకి తెలియడంతో జనాల్లో విస్తృతమైన చర్చ మొదలైంది.. ఆ డబ్బును బయటికి తీసుకొచ్చి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తే దేశం బాగుపడుతుందని నెటిజన్లు పేర్కొంటున్నారు.

## జమ్మూకశ్మీర్‌పై ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం..




**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌కు సంబంధించి పాకిస్థాన్ పర్యటనలో తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితమని, ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌దీప్ జైశ్వాల్ అన్నారు. వారంవారం జరిపే మీడియా సమావేశంలో జైశ్వాల్ శుక్రవారంనాడు మాట్లాడుతూ, ఎర్డోగాన్ వ్యాఖ్యలపై టర్కీ అంబాసిడర్‌కు భారత్ తీవ్ర నిరసన తెలియజేసిందని చెప్పారు. భారతదేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారానికి సంబంధించి ఎర్డోగాన్ వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, భారత్‌కు వ్యతిరేకంగా చొరబాట్లు, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ ప్రేరేపిస్తోందని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాద విధానమే జమ్మూకశ్మీర్‌కు అసలైన ముప్పని అన్నారు.

### ఎర్డోగాన్ ఏమన్నారు?

పాక్‌లో రెండ్రోజుల అధికార పర్యటనలో భాగంగా ఎర్దెగోన్ కశ్మీర్ అంశంపై మాట్లాడారు. కశ్మీర్ సమస్యను ఇండియా, పాకిస్థాన్ చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, కశ్మీర్ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానానికి అనుగుణంగా ఉభయదేశాలు చర్చించుకోవాలన్నారు. కశ్మీర్ సోదరులకు తాము సంఘీభావం తెలుపుతున్నట్టు ఆయన ప్రకటించారు.

### జమ్మూకశ్మీర్‌పై భారత్ వైఖరి ఏమిటి?

కేంద్ర పాలత ప్రాంతాలైన జమ్ము, కశ్మీర్, లద్దాఖ్‌లు భారతదేశంలో అంతర్భాగమని భారత్ పదేపదే స్పష్టం చేస్తోది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను 2019 ఆగస్టు 5న రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. తిరిగి రాష్ట్ర హోదా కల్పించే దిశగా ఇటీవల జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు సైతం నిర్వహించింది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

## భారత్‌కు అమెరికా సాయం.. బంగ్లాకు మళ్లిందా?





**న్యూఢిల్లీ:** అమెరికా 21 మిలియన్ డాలర్ల సాయం వ్యవహారం.. కొత్త మలుపు తిరిగింది. ఆ సాయం భారత సార్వత్రిక ఎన్నికలను ప్రభావితం చేసేందుకేనన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో బీజేపీ-కాంగ్రెస్‌లు పరస్పరం విమర్శలు గుప్పించుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ లోపు ఆ సాయాన్ని బంగ్లాదేశ్‌కు మళ్లించారంటూ ఓ జాతీయ మీడియా సంస్థ నుంచి కథనం వెలువడంది. దాని ఆధారంగా బీజేపీ-కాంగ్రెస్‌లు పరస్పర ఆరోపణలతో మండిపడుతున్నాయి. భారత్‌లో ఓటింగ్ శాతం పెంపు కోసం ఇచ్చిన ఆ నిధులను బంగ్లాదేశ్‌లో ఓ ప్రాజెక్టు వినియోగించారన్నది ఆ కథనం సారాంశం?. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ దీనిని ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసి.. బీజేపీ, ఆ పార్టీ అనుకూల మీడియాపై విరుచుకుపడ్డారు. దానిని షేర్ చేస్తూ ప్రతిపక్ష కాంగ్రెస్ బీజేపీపై నిప్పులు చెరుగుతోంది. అయితే.. ఆ కథనాన్ని ఫేక్ అంటూ బీజేపీ ఖండించింది. భారత్ లో ఎవరినో గెలిపించడానికి గత అధ్యక్షుడు జో బైడెన్ 21 మిలియన్ డాలర్ల(రూ.182 కోట్ల నిధులు) కేటాయించారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఓటింగ్‌ను పెంచడంద్వారా భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు బైడెన్ ప్రయత్నించారని ట్రంప్ విమర్శించారు. అందుకే డోజ్ దానిని రద్దు చేసిందని సమర్థించుకున్నారు. ఈ ట్రంప్ వ్యాఖ్యలపై భారత్‌లో దుమారం రేగింది. విదేశీ సంస్థల చేతుల్లో రాహుల్ గాంధీ కీలుబొమ్మలా మారారని బీజేపీ ధ్వజమెత్తగా.. ట్రంప్‌వి అర్థం లేని ఆరోపణలని కాంగ్రెస్ తిప్పికొట్టింది. ట్రంప్ వ్యాఖ్యలతో 2024 ఎన్నికల్లో విదేశీ శక్తులు పని చేస్తున్నాయని అప్పట్లో ప్రధాని మోదీ చేసిన ఆరోపణలు నిజమని తేలిందని బీజేపీ పేర్కొంది. విదేశీ శక్తులతో కలిసి రాహుల్ గాంధీ.. భారత్ వ్యూహాత్మక, భౌగోళిక ప్రయోజనాలను దెబ్బతీయాలని చూశారని బీజేపీ ఐటీ సెల్ హెడ్ అమిత్ మాలవీయ విమర్శించారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలు అర్థం లేని ఆరోపణలేనని కాంగ్రెస్ కొట్టిపారేసిం ది. యూఎస్ ఎయిడ్ ద్వారా దశాబ్దాలుగా భారత్‌లోని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు అందిన సాయంపై శ్వేత పత్రాన్ని కేంద్రం విడుదల చేయాలని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ డిమాండు చేశారు. ఇతర దేశాలకు ఇచ్చే నిధుల్లో కోత విధిస్తూ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఫిబ్రవరి 16న జాబితా ప్రకటించింది. అందులో భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు ఉద్దేశించిన నిధులను రద్దు చేసినట్లు ప్రకటించింది. డోజ్ నిర్ణయం.. భారత్‌లో రాజకీయ వివాదానికి దారి తీసింది.

## యూఎస్ఏఐడీ నిధుల వ్యవహారం కలవరపెడుతోంది

**న్యూఢిల్లీ:** భారతదేశంలోని ఎన్నికల ప్రక్రియలో జ్యోకం చేసుకునేందుకు గత బైడెన్ ప్రభుత్వం 21 మిలియన్ డాలర్లు కేటాయించడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుమానాలు వ్యక్తం చేయడం, అక్కడ ఎవరో ఎన్నిక కావాలని ప్రయత్నం చేసినట్టు ఉందని వ్యాఖ్యానించడంపై భారత విదేశాంగ శాఖ శుక్రవారంనాడు స్పందించింది. అమెరికా కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినేషన్ సమాచారం తీవ్రంగా కలవరపెడుతోందని ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ అన్నారు. "యూఎస్ఏ కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినేషన్ పేర్కొన్న విషయం మా దృష్టికి వచ్చింది. ఇది తీవ్రంగా కలవరచే అంశం. ఇది భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కిందకే వస్తుంది. దీనిపై సంబంధిత శాఖలు, ఏజెన్సీలు పరిశీలిస్తున్నాయి. ఇప్పటికిప్పుడు దీనిపై వ్యాఖ్యానించడం తొందరపాటే అవుతుంది. సంబంధిత అధికారులు పరిశీలించిన తర్వాత దీనిపై అప్డేట్‌తో మీ ముందుకు వస్తాం" అని మీడియాతో మాట్లాడుతూ రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. డొనాల్డ్ ట్రంప్ గురువారంనాడు వాషింగ్టన్ డీసీలో జరిగిన రిపబ్లికన్ గవర్నర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతూ, భారత్‌లో ఎన్నికల కోసం మనం 21 మిలియన్ డాలర్లు ఎందుకు కేటాయించాలి? మనకే చాలా సమస్యలు ఉన్నాయి. మనం మన ఎన్నికల గురించి చూసుకోవాలి. భారత్‌లో ఎన్నికల కోసం 21 మిలియన్ డాలర్లు కేటాయించిన విషయం మీకు తెలుసా? అక్కడే ఎవరో ఎన్నిక కావాలని ప్రయత్నించినట్టు కనిపిస్తోంది. ఇది కిక్‌బ్యాక్ స్కీమ్‌లా కనిపిస్తోంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనికి ముందు ఫిబ్రవరి 16న అమెరికా డోజ్ శాఖ యూఎస్ఏఐడీ నిధుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. పొదుపు చర్యల్లో భాగంగా భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఉద్దేశించి 21 మిలియన్ డాలర్ల నిధులను రద్దు చేస్తున్నట్ట ప్రకటించింది. కాగా, యూఎస్ఏఐడీ నిధులు భారత్‌లో ఎవరికి చేరాయో చెప్పాలనే డిమాండ్లు భారత్‌లో మొదలయ్యాయి. బీజేపీ, కాంగ్రెస్ మధ్య వివాదానికి కూడా దారితీసింది. కాంగ్రెస్ హయాంలో యూపీఏ ప్రభుత్వానికి, ఎన్జీఓలకు మిలియన్ డాలర్ల నిధులు అందాయని బీజేపీ విమర్శలు గుప్పించింది. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక నిధుల రాకడ తగ్గిందని ఆ పార్టీ నేతలు తెలిపారు. అయితే ఈ వాదనను కాంగ్రెస్ కొట్టివేసింది. ట్రంప్ చేసిన ఆరోపణల్లో అర్థం లేదని, యూఎస్ఏఐడీ నిధులు ఎవరెవరికి అందాయనే వివరాలతో ఆయన శ్వేతపత్రం విడుల చేయాలని డిమాండ్ చేసింది.

# పవన్ కల్యాణ్ 'హరిహర వీరమల్లు' నుంచి 'కొల్లగొట్టినాదిరో' సాంగ్ ప్రోమో




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో వస్తున్న భారీ చిత్రం 'హరిహర వీరమల్లు పార్ట్-1: స్వోర్డ్ ఆఫ్ స్పిరిట్'. ఈ పీరియాడిక్ చిత్రం నుంచి రెండో సింగిల్ రానుంది. ఫిబ్రవరి 24న 'కొల్లగొట్టిందిరో' సాంగ్ రిలీజ్ కానుండగా... నేడు ఆ పాట ప్రోమో విడుదల చేశారు. యూట్యూబ్ లో ఈ ప్రోమోకు రెస్పాన్స్ మామూలుగా లేదు. లైక్స్ మీటర్ పరుగులు పెడుతోంది.

"కోర కోర మీసాలతో కొదమ కొదమ అడుగులతో" అంటూ సాగే ఈ పాటలో పవన్ తో పాటు హీరోయిన్ నిధి అగర్వాల్, నటి అనసూయలను చూడొచ్చు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి అందించిన బాణీలకు చంద్రబోస్ సాహిత్యం అందించారు. మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల ఈ పాటను ఆలపించారు.

కాగా, హరిహర వీరమల్లు చిత్రానికి అత్యధిక భాగం క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించడం తెలిసిందే. ఇంకా చిత్రీకరణ మిగిలుండగానే క్రిష్ ఈ ప్రాజెక్టు నుంచి వైదొలిగారు. ఆయన స్థానంలో ఈ చిత్ర నిర్మాత ఏఎం రత్నం తనయుడు జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. తాజాగా, సాంగ్ ప్రోమో రిలీజ్ లో టైటిల్స్ లో 'దర్శకత్వం జ్యోతికృష్ణ-క్రిష్ జాగర్లమూడి' అని వేయడం గమనించవచ్చు. 'హరిహర వీరమల్లు' చిత్రం మార్చి 28న వరల్డ్ వైడ్ గా థియేటర్లలో విడుదల కానుంది.

# స్టాండింగ్ ఓవేషన్స్ చేసేలా కోర్ట్ : నాని

న్యాచురల్ స్టార్ నాని హీరోగానే కాదు నిర్మాతగా కూడా తన అభిరుచిని చూపిస్తున్నాడు. నాని నిర్మాతగా ఇప్పటికే 3, 4 సినిమాల దాకా వచ్చాయి ఐతే నాని నిర్మాతగా వస్తున్న లేటెస్ట్ సినిమా కోర్ట్. ఈ సినిమాను రామ్ జగదీష్ డైరెక్ట్ చేయగా ప్రియదర్శి, హర్ష్ రోషన్, శ్రీదేవి ప్రధాన పాత్రలుగా నటించారు. సినిమాను నాని సమర్పిస్తుండగా దీప్తి గంటా, ప్రశాంతి నిర్మిస్తున్నారు. రీసెంట్ గా కోర్ట్ సినిమా నుంచి ఒక సాంగ్ రిలీజ్ కాగా అది సూపర్ హిట్ అయ్యింది. ఇక కోర్ట్ సినిమా గురించి మరిన్ని డీటైల్స్ అందించేందుకు మీడియా ముందుకు వచ్చారు నాని అండ్ టీం. సినిమాలో ముఖ్యంగా పోస్కో చట్టం గురించి చర్చించామని. సినిమాలో మెయిన్ లీడ్ ఎవరన్నది కాదు సినిమా కథ ఏంటన్నది ప్రధానమని అన్నారు. ఈ సినిమా కథ కోసం పోస్కో యాక్ట్ మీద దర్శకుడు రామ్ జగదీష్ చాలా రీసర్చ్ చేశాడని చెప్పారు నాని. లేకుంటే మమ్మల్ని గుర్తు పెట్టుకోరు అంతేకాదు సినిమాకు సంబందించిన మరికొన్ని డీటైల్స్ ట్రైలర్ లో తెలుస్తాయని. ఇక సినిమా తప్పకుండా బ్లాక్ బస్టర్ సాధించే అర్హత ఉందని.. ఈ సినిమాకు ఆడియన్స్ స్టాండింగ్ ఓవేషన్ చేస్తారని. సాధారణంగా ఒక సినిమా సక్సెస్ అయితే మనం గెలిచినట్టు అనిపిస్తుందని కానీ కోర్ట్ సినిమా సక్సెస్ అయితే ఆడియన్స్ గెలిచినట్టు అవుతుందని అన్నారు నాని. తను నటించే సినిమాల కథ విషయంలోనే చాలా కేర్ తీసుకునే నాని ఇక




నిర్మించిన సినిమా విషయంలో ఎలాంటి జాగ్రత్త వహిస్తాడన్నది తెలిసిందే. కోర్ట్ సినిమా ముఖ్యంగా పోస్కో చట్టం గురించి చెప్పబోతున్నారని తెలుస్తుంది. ఐతే నాని ఈ సినిమా మీద ఎంత నమ్మకం ఉంటే సినిమా కచ్చితంగా బ్లాక్ బస్టర్ డిసర్వ్ చేస్తుందని అన్నాడో అర్థం చేసుకోవచ్చు. అదీగాక ప్రియదర్శి చేసిన ఇలాంటి కొత్త ప్రయత్నాలు అన్నీ కూడా మంచి సక్సెస్ సాధించాయి. మరి ఈ కోర్ట్ కూడా వాటి సరసన నిలుస్తుందా లేదా అన్నది చూడాలి. నాని నిర్మించిన కోర్ట్ సినిమా మార్చి 14న ప్రేక్షకుల ముందుకు వస్తుంది. నాని కాన్ ఫిడెంట్స్ చూస్తుంటే ఒక మంచి సినిమా తీశామన్నది కనిపిస్తుంది. మరి ఈ కోర్ట్ ని ఆడియన్స్ ఎలా రిసీవ్ చేసుకుంటారు అన్నది సినిమా వస్తేనే తెలుస్తుంది.

# లవ్ స్టోరీకి సూపర్ కీర్తి సురేష్ రివ్యూ!

'రాయన్' సినిమా తర్వాత ధనుష్ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'నిలవుకు ఎన్‌మేల్ ఎన్నడి కోబమ్'. ఈ సినిమాతో ధనుష్ తన మేనల్లుడు పవిష్ నారాయణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. అల్లుడి బాధ్యతను ధనుష్ భుజాలపై వేసుకోవడంతో మొదటి నుంచే ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ సినిమాలో హీరోయిన్స్‌గా అనిఖ సురేంద్రన్, ప్రియా ప్రకాష్ వారియర్ నటించారు. ముఖ్య పాత్రలో మాథ్యూ థామస్ నటించారు. నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాపై తమిళ సినీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా హీరోయిన్ కీర్తి సురేష్ ఈ సినిమాకు తనదైన శైలిలో రివ్యూ ఇచ్చారు. కీర్తి సురేష్ 'నిలవుకు ఎన్‌మేల్ ఎన్నడి కోబమ్' సినిమా ప్రీమియర్ షో చూశారు. సినిమా చూసిన తర్వాత కీర్తి సురేష్ స్పందిస్తూ.... సినిమాను ఇప్పుడే చూశాను. సినిమా కొత్తగా అనిపించింది. ధనుష్ గారు మరోసారి మీ దర్శకత్వంలో విభిన్నమైన సినిమాను చూసే అవకాశం కల్పించారు. మీ మేకింగ్ స్టైల్ నాకు చాలా నచ్చుతుంది. అదే స్టైల్ ఇందులోనూ కొనసాగింది. సినిమాలో చాలా ఎక్కువ మంది నటీనటులు ఉన్నారు. వారందరినీ చక్కగా చూపిస్తూ, వారి పాత్రలకు ప్రాముఖ్యత కల్పిస్తూ కథను, స్క్రీన్‌ప్లేను నడిపించడం మామూలు విషయం కాదు. అందరిని అలా చూడటం చాలా సంతోషంగా అనిపించింది. స్క్రీన్‌పై పవిష్ ను చూస్తూ ఉంటే ధనుష్ గారిని చూసినట్లే ఉంది. ఆయన యాక్టింగ్, హావభావాలు, డైలాగ్ ఇలా ప్రతిదీ ధనుష్ గారిని గుర్తు చేసే విధంగా చేశాడు. మొదటి సినిమానే అయినా పవిష్ స్క్రీన్‌పై ఒదిగి పోయాడు. ఒక అద్భుతమైన సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టినందుకు అభినందనలు. మాథ్యూ థామస్ గారు మీ పాత్ర చాలా రోజులు గుర్తుండి పోతుంది. సినిమాలో మీ పాత్ర చక్కగా ఆకట్టుకునే విధంగా ఉంది. ప్రియాంకా మోహన్ నీ డాన్స్ చాలా బాగుంది. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ ఆకట్టుకున్నారు. సినిమా సక్సెస్ టాక్ తెచ్చుకున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అంటూ కీర్తి సురేష్ చెప్పుకొచ్చింది. ధనుష్ గత చిత్రాలతో పోల్చితే ఈ సినిమా పూర్తి విభిన్నంగా సాగింది. లవ్ స్టోరీని పెద్ద పెద్ద యాక్షన్ సన్నివేశాలతో, ట్విస్ట్‌లతో కాకుండా సింపుల్‌గా సరదాగా కూడా చెప్పవచ్చు అని ధనుష్ ఈ సినిమాతో నిరూపించారు. సినిమాకు నెటిజన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. తెలుగు లో ఈ సినిమాను జాబిలమ్మ నీకు అంత కోపమా అనే టైటిల్‌తో విడుదల చేశారు. పెద్ద సినిమాలు లేకపోవడంతో ధనుష్ అభిమానులు ఎక్కువ



# అంజనాదేవి అస్వస్థతకు గురయ్యారనే వార్తల్లో నిజం లేదు

## మెగాస్టార్ టీమ్ స్పందన



మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురయ్యారంటూ ఉదయం నుంచి వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ తెల్లవారుజామున ఆమెను హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. తల్లి అనారోగ్యం విషయం తెలిసి విజయవాడ నుంచి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హుటాహుటిన హైదరాబాద్ చేరుకున్నారని కూడా వార్తలు వచ్చాయి. పవన్ కల్యాణ్ విజయవాడలో ఈ రోజు కార్యక్రమాలను, అధికారులతో సమీక్షలను రద్దు చేసుకున్నారని అధికార వర్గాలు తెలిపాయి. మరోవైపు అంజనాదేవి అస్వస్థతకు గురయ్యారనే వార్తలపై చిరంజీవి టీమ్ స్పందించింది. ఆ వార్తల్లో నిజం లేదని తెలిపింది. కేవలం సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగానే ఆమెను గత వారం ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని వెల్లడించారు.

# చిరంజీవి ప్రోత్సాహం మరువలేనిది : సందీప్ కిషన్



మజాకా'తో ప్రేక్షకులను అలరించేందుకు నటుడు సందీప్ కిషన్ సిద్ధమయ్యారు. ఈ మూవీ మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఇది విడుదల కానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సందీప్‌కిషన్ పలు విశేషాలు పంచుకున్నారు. కెరీర్‌లో తాను ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని అన్నారు. ప్రస్తుతం మంచి ప్రాజెక్ట్‌లు చేస్తున్నానని తెలిపారు. ఎవరి సపోర్ట్ లేకుండా నేను పరిశ్రమలోకి వచ్చాను. కెరీర్ పరంగా ఎత్తుపల్లాలు చూశాను. 'ఒక్క అమ్మాయి తప్ప' సినిమా ముందు వరకూ ఎంతోమంది దర్శక, నిర్మాతలు తమ కథలను నాతో పంచుకునేవారు. కథలపై నాకొక మంచి జడ్జిమెంట్ ఉంటుందని వారు నమ్మేవారు. కానీ ఆ తర్వాత పరిస్థితి మారిపోయింది. నా సినిమాలు వరుస పరాజయాలు అందుకోవడంతో నా జడ్జిమెంట్ సరైనది కాదని వారు భావించారు. కెరీర్‌లో వరుస అపజయాలు, రిలేషన్‌షిప్ బ్రేకప్.. జీవితంలో ఏం జరుగుతుందో అర్థంకాక ఎంతో బాధపడ్డా. రోజుకు అరకిలో ఐస్‌క్రీమ్, చాక్లెట్స్ తినేశా. నా బరువు 97 కిలోలకు చేరింది. ఆ సమయంలో నా స్నేహితుడు రూ.కోటి ఇస్తే 'నిను వీడని నీడను నేనే' చేసి రూ.6 కోట్లు రాబట్టా. అక్కడినుంచి జాగ్రత్తగా కథలు ఎంచుకుంటూ కష్టపడుతున్నా' అని సందీప్ కిషన్ అన్నారు. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా తెరకెక్కిస్తోన్న చిత్రంలో యాక్ట్ చేయడంపై మాట్లాడుతూ.. ఆ సినిమా చిత్రీకరణ మొదలుపెట్టామంతే. వరుస ప్రాజెక్ట్‌ల వల్ల నా డేట్స్ సర్దుబాటు చేయడం వీలుపడలేదు. త్వరలోనే ఆ సెట్‌లోకి అడుగుపెడతా. 'మజాకా' షూట్ సమయంలో ఓసారి అనుకోకుండా అగ్ర కథానాయకుడు చిరంజీవిని కలిశాను. మా మధ్య మంచి అనుబంధం ఉంది. 'మజాకా' కథ చేస్తున్నందుకు నన్ను మెచ్చుకున్నారు. ఈ కథ తనకెంతో నచ్చిందని.. తాను చేయలేకపోయినందుకు బాధపడ్డానని తెలిపారు. 'సంజయ్‌తో నువ్వు సినిమా చేస్తున్నావని తెలిసింది. ఒక తెలుగు హీరోతో వాళ్లు సినిమా చేయాలనుకుంటున్నారంటే మనం గర్వపడాల్సిన విషయం' అన్నారు. ఆ మాట నాకెంతో ఆనందాన్ని ఇచ్చింది. నేను ఆ విధమైన ప్రశంసలనే అందరి నుంచి కోరుకుంటున్నా అని చెప్పారు.

# మణిరత్నం సినిమాలో ఛాన్స్ కొట్టేసిన నవీన్ పోలిశెట్టి

టాలీవుడ్ యువ కథానాయకుడు నవీన్ పోలిశెట్టి బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఆయన దిగ్గజ దర్శకుడు మణిరత్నంతో సినిమా చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, జాతి రత్నలు, మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నవీన్. సినిమా సినిమాకు గ్యాప్ తీసుకునే నవీన్ ఇటీవల యాక్సిడెంట్ కావడంతో చేయికి గాయం అయ్యింది. దీంతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. అయితే నవీన్ ప్రస్తుతం చేస్తున్న చిత్రం అనగనగా ఒకరాజు. మీనాక్షి చౌదరీ ఈ సినిమాలో కథనాయికగా నటిస్తుంది. ఈ సినిమా అనంతరం నవీన్ మణిరత్నం సినిమాలో చేయబోతున్నట్లు తెలుస్తుంది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి త్వరలోనే అన్ని వివరాలు వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మణిరత్నం విషయానికి వస్తే.. ప్రస్తుతం థగ్ లైఫ్ అనే సినిమను తెరకెక్కిస్తున్నాడు. కమల్ హాసన్, శింబు ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ చిత్రం ఈ సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

